ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 167 శుక్రవారం 05 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 167 Friday 05 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## సాగునీటి ప్రాజెక్టుల పనులపై
# ప్రభుత్వం దృష్టి

- పాలమూరు పర్యటనలో రేవంత్ రెడ్డి
- కాట్రేవుపల్లి ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ పర్యటన
- కాట్రేవుపల్లిలోని మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనుల పరిశీలన
- సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు



**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 04 :**
పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతుల పరిశీలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి జిల్లాలోని నారాయణపేట-కొడంగల్, పాలమూరు-రంగారెడ్డితో పాటు పెండింగ్ ప్రాజెక్టుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీస్తున్నారు. సాయంత్రం కొల్లాపూర్‌లోని సోమశిలలోనే సీఎం బస చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. రేపు పీఆర్ఎల్ఐ ప్రాజెక్టులోని ప్యాకేజీలను పరిశీలించుకుంటూ వచ్చిన అనంతరం జడ్చర్లలో భారీ బహిరంగ సభలో పాల్గోనున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టుల పనులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల పురోగతిని పరిశీలించేందుకు సీఎం రేవంత్ పాలమూరు జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇవాళ, రేపు మొత్తం ఉమ్మడి - మిగతా 2 లో

## ప్రజలకు కార్పొరేట్ స్థాయి సేవలు.
## రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



- రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదన్న మంత్రి పొంగులేటి
- రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఏర్పాటు
- ఇప్పటికే నాలుగు సమీకృత భవనాలకు శంకుస్థాపన
- భూముల రికార్డుల పూర్తి డిజిటలైజేషన్‌కు ప్రభుత్వం కసరత్తు
- సందేహాలు, ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ, వాట్సాప్ సేవలు అందుబాటులో

**ఎడిటర్,హైదరాబాద్, వార్త సంధ్య :**
తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రజాకేంద్రీకృతంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలోని తాలిమ్ ప్రాంతంలో - మిగతా 2 లో

## పవన్ సభకు అనుమతి
## ఎందుకు ఇవ్వలేదు



- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎద్దేవా
- ఎవరైనా, ఎక్కడైనా సభ పెట్టుకునే హక్కు ఉందని వ్యాఖ్య
- రాజకీయ పరిస్థితులను బట్టి తెలంగాణలో పొత్తు ఉంటుందని వివరణ
- జనసేనతో పొత్తుపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి

**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 04 :**
తెలంగాణలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభ పెడతానంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. - మిగతా 2 లో

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు

- ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!
- డీలిమిటేషన్ బిల్లుపై కేంద్రం మరోసారి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం
- 2029 ఎన్నికల లోపే పూర్తి చేయాలని యోచన
- ప్రాంతీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు
- గతంలోని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి అడుగులు
- ఏకాభిప్రాయం కోసం ముందస్తు చర్చలు



**వార్త సంధ్య, ఢిల్లీ, జూన్ 04 :**
నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం యత్నిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. ఆ గడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారం. నిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం - మిగతా 2 లో

## చంచల్‌గూడ జైల్లో
## బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్


- సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బాల్క సుమన్ వ్యాఖ్యలు
- చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సుమన్
- కేటీఆర్‌తో పాటు జైలుకు వెళ్లిన తలసాని, సుధీర్ రెడ్డి



**వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 04 :**
చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను - మిగతా 2 లో

## ఎట్టకేలకు కేరళను తాకిన రుతుపవనాలు

- మూడు రోజులు ఆలస్యంగా దేశంలోకి ప్రవేశం
- దేశవ్యాప్త వర్షాకాలానికి ఆరంభం
- రైతుల్లో కొత్త ఆశలు
- జులై మధ్య నాటికి దేశమంతటా విస్తరించే అవకాశం
- దేశ ఆర్థిక వ్యవస్థకు ఊరటనిచ్చే వార్త



**వార్త సంధ్య, కేరళ, జూన్ 04 :**
దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ శాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. సాధారణంగా జూన్ 1వ తేదీన రావాల్సిన రుతుపవనాలు, ఈసారి మూడు రోజులు - మిగతా 2 లో

## అమిత్ షాపై వివాదాస్పద వ్యాఖ్యలు

- మమతా బెనర్జీపై కేసు నమోదు!
- హోం శాఖపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు
- బంగ్లాదేశ్ నేత హాదీ హత్య వెనక కేంద్రం ఉందన్నారని ఫిర్యాదు
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా మాట్లాడారని పోలీసులకు న్యాయవాది ఫిర్యాదు

2 లో






## శ్రీసిటీలో
## రైల్వే రోలింగ్ మిల్లు

- రష్యా దిగ్గజానికి లోకేష్ కీలక ప్రతిపాదనలు
- రష్యా పర్యటనలో నోవోస్టల్-ఎం ఛైర్మన్‌తో మంత్రి లోకేష్ సమావేశం
- శ్రీసిటీలో రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న నోవోస్టల్ ఛైర్మన్

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 04 :**
ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్, తన పర్యటనలో మూడో రోజు కీలక సమావేశం నిర్వహించారు. రష్యాకు - మిగతా 2 లో

## దమ్ముంటే నన్ను
# అరెస్ట్ చేయండి



- వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని
- బియ్యం దొంగతనం చేశానని తనపై ఆరోపణలు చేస్తున్నారన్న పేర్ని నాని
- దమ్ముంటే విచారణ జరిపి జైల్లో పెట్టాలని సవాల్
- డీఎస్సీలో చేసిన పాపాలు చంద్రబాబును, మంత్రులను వదిలిపెట్టవని వ్యాఖ్య

**వార్త సంధ్య, అమరావతి, జూన్ 04 :**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

## లండన్ ఐ తరహాలో అమరావతిలో
# ‘అమరావతి ఐ’

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఏపీ కేబినెట్ భేటీ..
- లండన్ ఐ తరహాలో అమరావతిలో ‘అమరావతి ఐ’ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం
- పోలవరం ఎడమ కాలువకు సవరించిన అంచనాలు, పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు భూకేటాయింపులు



**వార్త సంధ్య, అమరావతి, జూన్ 04 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేసే పలు చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది.
రాజధాని అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చే ‘అమరావతి ఐ’ ప్రాజెక్టు నుంచి గ్రామీణ పేదల బతుకులకు భరోసా ఇచ్చే కొత్త ఉపాధి హామీ పథకం వరకు దాదాపు 35కు పైగా కీలక అంశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి ఆమోదముద్ర వేసింది. సమావేశం అనంతరం సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను సమగ్రంగా వివరించారు. లండన్, దుబాయ్ నగరాల్లోని ఐకానిక్ నిర్మాణాల తరహాలో, కృష్ణా నది ఒడ్డున ఆరు ఎకరాల విస్తీర్ణంలో ‘అమరావతి ఐ’ నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో 30 ఏళ్ల లీజు ప్రాతిపదికన ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. దీనికోసం టెండర్లు ఆహ్వానించేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా అమరావతి, కృష్ణా నది అందాలను పర్యాటకులు వీక్షించేందుకు వీలు కలుగుతుందని, ఇది ప్రపంచ పర్యాటక పటంలో అమరావతికి - మిగతా 2 లో

# సంపాదకీయం

## పాడి పరిశ్రమలో ఇంధన పొదుపు ఇలా

ఇరాన్–అమెరికా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితి! మన దేశంలో ప్రతి రంగమూ ఇంధన సరఫరా, వినియోగాలపైనే ఆధారపడి ఉంది. ఇంధన పొదుపు పాటించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో రాజకీయ నాయకులు స్పందించడం శుభసూచకం. ఇది మనందరికీ ఆదర్శనీయం.ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక డెయిరీ కంపెనీలు ప్రతిరోజూ రెండూ పూటలా లారీలు, ట్రాక్టర్లు, ఆటోలలో అనేక వేల గ్రామాల నుంచి తమ డెయిరీలు, పాల శీతల కేంద్రాలు, బల్క్‌మిల్క్ కూలింగ్ సెంటర్లకు పచ్చిపాలను రవాణా చేస్తున్నాయి. అలాగే శీతలపరచిన లేదా పాశ్చురైజ్డ్ పాలను మరల వినియోగ కేంద్రాలకు ట్యాంకర్లు, లారీలలో తరలిస్తున్నాయి. రైల్వేలు, రోడ్డు రవాణా సంస్థల తర్వాత అత్యధికంగా డీజిల్‌ను వినియోగించేది డెయిరీ రంగమే! కొన్ని చర్యల్ని పాటిస్తే డీజిల్ వినియోగం చాలా వరకు తగ్గుతుంది.పూర్వం ఈ డెయిరీలు తమ పాల సేకరణను ఒకటి, రెండు జిల్లాలకు పరిమితం చేసేవి. గత కొన్నేళ్లుగా అనేక ప్రైవేటు డెయిరీలు ఈ రంగంలోకి ప్రవేశించడంతో సహకార, డెయిరీ కంపెనీలు తమ వ్యాపార మనుగడ కోసం సుదూరంగా ఉన్న జిల్లాల్లోని గ్రామాల్లో కూడా పచ్చిపాలను సేకరించి తమ తమ ఉత్పత్తుల కేంద్రాలకు తరలిస్తున్నాయి. వీరి మధ్య ఏర్పడ్డ పోటీ వల్ల ఒకే గ్రామం లేదా జిల్లాలో 3--4 డెయిరీలు పాల సేకరణ చేపట్టడం వల్ల రవాణా వాహనాల సంఖ్యతో పాటు ఇంధన వినియోగం గణనీయంగా పెరిగింది. వివిధ డెయిరీలు సమన్వయంతో వారి వారి అవసరాలకు అనుగుణంగా పాల సేకరణ పరిధుల్ని నిర్ణయించుకుని, క్రమశిక్షణను పాటిస్తే వాహనాల ఇంధన వినియోగం ఆదా అవుతుంది. కొన్ని గ్రామాల కూడళ్లలో మినీ మిల్క్ చిల్లింగ్ సెంటర్లు (బల్క్ మిల్క్ కూలర్లు)ను ఏర్పాటు చేస్తే ఈ కేంద్రాలలో 3--4 పూటల్లో సేకరించిన పాలను ఒకేసారి ట్యాంకర్లలో ప్రధాన డెయిరీలకు తరలించవచ్చు. దీంతో రవాణా, ఇంధన వ్యయం చాలా వరకు తగ్గుతుంది. ఈ బల్క్ కూలింగ్ సెంటర్లకు సౌరశక్తిని వినియోగిస్తే ఖర్చు నామమాత్రంగా ఉంటుంది.జాతీయ పాడి పరిశోధనా సంస్థ నాలుగు దశాబ్దాల నాడే విశేష పరిశోధనల ద్వారా రూపొందించిన రసాయనాలతో పచ్చిపాలను నిల్వ చేస్తే, అవి సాధారణ ఉష్ణోగ్రతలోనే రెండు మూడు రోజుల వరకు నిల్వ ఉంటాయి. ఈ పాలను డెయిరీలో పాశ్చురైజ్ చేసి వినియోగదారులకు సరఫరా చేశాక వారు తమ గృహాలలో వాటిని వేడి చేస్తే... అందులో కలిపిన రసాయనాలు ఆవిరైపోతాయి. దీంతో వినియోగదారుల ఆరోగ్యానికీ, పాల ఉత్పత్తుల రంగూ రుచీ నాణ్యతకూ ఎటువంటి హానీ ఉండదు. శ్రీలంక, బంగ్లాదేశ్, కొన్ని ఆఫ్రికా దేశాలలో ఈ విధానం అమలులో ఉంది. దీనిని మన దేశంలో అమలుచేయడానికి ఆహార కల్తీ నివారణ చట్టాన్ని సవరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.పాల రవాణాకు వాడే వాహనాలను విద్యుత్ వాహనాలుగా మారిస్తే రోజూ కొన్ని లక్షల లీటర్ల డీజిల్ వినియోగం ఆదా అవుతుంది. ఈవీ వాహనాల రీచార్జింగ్ సదుపాయాలను పాల శీతల కేంద్రాలు, డెయిరీల వద్ద ఏర్పాటు చేయాలి. ఈవీ వాహనాల మార్పునకు అవసరమయ్యే పెట్టుబడిని కాంట్రాక్టర్లకు డెయిరీలు ఏర్పాటుచేసి, నెలవారీ బిల్లుల్లో మినహాయించుకోవచ్చు. డెయిరీ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది వినియోగించే వాహనాలను కూడా విద్యుత్ వాహనాలుగా మార్చాలి. ఇకపై కంపెనీలు కొనే వాహనాలన్నీ ఇవే కావాలి. ఒకే వాహనంలో నలుగురు సిబ్బంది కలిసి ప్రయాణం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.డెయిరీ భవన సముదాయాలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవాలి. వీటిలో 70--80 డిగ్రీల వరకు సూర్యశక్తి వల్ల వేడెక్కిన నీటిని బాయిలర్స్‌లోకి పంపి ఆవిరిని ఉత్పత్తి చేస్తే, బాయిలర్స్‌లో వాడే ఫర్నేస్ ఆయిల్ లేదా బొగ్గు వినియోగం సగానికి పైగా తగ్గుతుంది. ఈ విధానాన్ని 35 ఏళ్లనాడే మేఘాలతో చల్లగా ఉండే ఊటీ డెయిరీలో గుర్తించాను. అలాగే ఖాళీ పాల ప్యాకెట్లను సేకరించి రీ సైకిల్ చేయాలి. లేదా వీటికి వాడే పాలి ఎథిలిన్‌కు ప్రత్యామ్నాయంగా చౌకగా లభ్యమయ్యే సురక్షిత ప్యాకింగ్ ఫిల్మ్ కోసం అన్వేషించాలి. డెయిరీ రంగంపై ఇంధన సమస్య ప్రభావాల మీద లోతైన చర్చ అవసరం. కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు, ఇండియన్ డెయిరీ అసోసియేషన్, నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు, ఇతర డెయిరీ కంపెనీల యాజమాన్యాలు ముందుకొచ్చి జాతీయ, ప్రాంతీయ స్థాయి సదస్సులు నిర్వహించాలి. వీలయినంత త్వరగా వీటిని నిర్వహించి నిపుణుల సూచనలు తీసుకుని, వాటిని అమలుచేయాలి. ఇంధన పొదుపు మనందరి తక్షణ కర్తవ్యం.

# లండన్ ఐ తరహాలో అమరావతిలో 'అమరావతి ఐ'

**మొదటిపేజీ తరువాయి -** ప్రత్యేక స్థానం కల్పిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**రాజధాని నిర్మాణ పనులకు ఊతం**

అమరావతిలో నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుంది. హైకోర్టు భవనం బాహ్య సుందరీకరణ పనుల కోసం రూ. 547 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. అదేవిధంగా, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీల నివాస భవనాల్లో హోమ్ ఆటోమేషన్, ఇతర ఆధునిక సౌకర్యాల కల్పన కోసం రూ. 94.90 కోట్ల పనులకు ఆమోదం తెలిపింది. రాజధానిలో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం ఏపీఐఐసీకి ఎనిమిది ఎకరాల భూమి కేటాయింపును నిర్ధారించారు. రానున్న 9-10 నెలల్లో దీని నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గ్రామీణ ఉపాధికి 125 రోజుల గ్యారెంటీ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్' పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జూలై 1, 2026 నుంచి ఈ పథకం అమలులోకి వస్తుంది. దీని కింద ప్రస్తుతం ఉన్న 100 రోజుల ఉపాధి హామీని 125 రోజులకు పెంచారు. దీనివల్ల ప్రతి గ్రామీణ కుటుంబానికి అదనంగా ఏటా రూ. 7,675 లబ్ధి చేకూరుతుంది. ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు సమకూరుస్తాయి. అంతేకాకుండా, కూలీలకు 15 రోజుల్లోగా వేతనాలు చెల్లించాలని, ఆలస్యమైతే రోజుకు 0.05% చొప్పున వడ్డీ చెల్లించాలని నిబంధన విధించడం గమనార్హం.

**కొత్త పాలసీలతో ప్రగతి పథం**

విమానయాన పాలసీ: రాష్ట్ర విమానయాన రంగంలో భారీ లక్ష్యాలతో కొత్త పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2035 నాటికి ప్యాసింజర్ మార్కెట్ షేర్‌ను 4 శాతానికి, ఎయిర్ కార్గో మార్కెట్ షేర్‌ను 5 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త విమానాశ్రయాలు, వాటర్ డ్రోమ్‌ల ఏర్పాటు, ఏరోస్పేస్ తయారీలో పెట్టుబడులను ఆకర్షించడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశాలు.బీచ్ షాక్ పాలసీ: రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు గోవా, ఒరిస్సా తరహాలో బీచ్ షాక్‌ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పైలట్ ప్రాజెక్ట్‌గా తొలి దశలో చీరాలలోని సూర్యలంక, విశాఖపట్నం బీచ్‌లలో రెండేసి చొప్పున షాక్‌లను ఏర్పాటు చేస్తారు.అవయవదాన చట్టం: అవయవదానం, అవయవ మార్పిడి కార్యకలాపాలను నియంత్రించేందుకు కేంద్రం తీసుకొచ్చిన 'ది ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్-2011'ను రాష్ట్రంలో అమలు చేసేందుకు కేబినెట్ నిర్ణయించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, అవయవాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈ చట్టాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురానున్నారు.

**వ్యవసాయం, పరిశ్రమలకు చేయూత**

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ప్యాకేజీ 5, 5ఏ పనులకు సంబంధించి అంచనా వ్యయాన్ని రూ. 352.6 కోట్ల నుంచి రూ. 796.66 కోట్లకు సవరిస్తూ కేబినెట్ పరిపాలన అనుమతులు ఇచ్చింది. అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టుకు 21 పోస్టులను మంజూరు చేసింది. ఈ కేసుల పరిష్కారానికి మంత్రులతో ఒక సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం నెడ్‌క్యాప్ ద్వారా పలు కంపెనీలకు భూములు లీజుకు ఇచ్చే ప్రతిపాదనలకు కూడా ఆమోదం లభించింది.

**ఇతర కీలక నిర్ణయాలు**

శ్రీ సిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ: తిరుపతి జిల్లా శ్రీ సిటీలో కొత్త ప్రైవేట్ యూనివర్సిటీ ఏర్పాటుకు వీలుగా ఏపీ ప్రైవేట్ యూనివర్సిటీ యాక్ట్-2016 సవరణకు ఆర్డినెన్స్ జారీకి ఆమోదం. అంతర్జాతీయ యోగా దినోత్సవం: జూన్ 7 నుంచి 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు రూ.10 కోట్లు మంజూరు.భూముల రీ-క్లాసిఫికేషన్: గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు గ్రామంలోని 25 ఎకరాల 'ట్యాంక్ పోరంబోకు' భూమిని 'గ్రామ కంఠం'గా మార్చేందుకు నిర్ణయం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సమస్యలను పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.టీడీపీ కార్యాలయాలకు భూమి: అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయాల నిర్మాణానికి 66 ఏళ్ల లీజు ప్రాతిపదికన భూమి కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.మొత్తంమీద, ఈ కేబినెట్ సమావేశం రాజధాని అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టించడం, పర్యాటక రంగానికి కొత్త ఊపునివ్వడం, గ్రామీణ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం, పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి బహుముఖ లక్ష్యాలతో సాగింది. ఈ నిర్ణయాలు రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

# శ్రీసిటీలో రైల్వే రోలింగ్ మిల్లు

**మొదటిపేజీ తరువాయి -** చెందిన ప్రముఖ మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ 'నోవోస్టల్-ఎం' చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో భేటీ అయ్యారు. భారత్‌లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించి, పలు కీలక ప్రతిపాదనలు ఆయన ముందుంచారు.భారత్‌లో ప్రస్తుతం పారిశ్రామిక వాతావరణం అత్యంత అనుకూలంగా ఉందని లోకేష్ తెలిపారు. పర్యావరణ అనుమతులు వేగంగా లభిస్తున్నాయని, మౌలిక సదుపాయాల మార్కెట్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఈ అవకాశాలను అందిపుచ్చుకుని, అత్యుత్తమ శ్రేణి రీబార్, వైర్ రాడ్‌లను తయారుచేసే అత్యాధునిక ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్ (ఈఏఎఫ్) స్టీల్ ప్లాంట్‌ను భారత్‌లో నిర్మించాలని లోకేష్ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో తక్షణ రైల్వే సైడింగ్ కనెక్టివిటీతో కూడిన స్ట్రక్చరల్ సెక్షన్, రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లును ఏర్పాటు చేయాలని కోరారు. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక




కారిడార్ పరిధిలోని ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు నేరుగా ముడిసరుకు అందించేందుకు ప్రత్యేకమైన హార్డ్‌వేర్ గాల్వనైజ్డ్ వైర్ ఫ్యాక్టరీని నిర్మించాలని సూచించారు. వీటితో పాటు, ముడి పదార్థాల లాజిస్టిక్స్ హబ్‌ను అభివృద్ధి చేయడానికి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని, తక్కువ కర్బన ఉక్కు తయారీలో భాగస్వాములు కావాలని ప్రతిపాదించారు.లోకేష్ ప్రతిపాదనలపై నోవోస్టల్-ఎం చైర్మన్ ఇవాన్ డెమ్చెంకో సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ ఏటా 2.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తూ, 60కి పైగా దేశాలకు ఎగుమతి చేస్తోందని వివరించారు. తమ మార్కెట్ విస్తరణలో భాగంగా భారతదేశ నిర్మాణ, ఉత్పాదక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఇప్పటికే జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు ముడిసరుకు అందిస్తున్నామని, ముంబై, చెన్నై వంటి నగరాల్లో పంపిణీ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలు ఆకర్షణీయంగా ఉన్నాయని, వాటన్నింటినీ తమ బోర్డుతో చర్చించి, క్షుణ్ణంగా పరిశీలిస్తామని డెమ్చెంకో హామీ ఇచ్చారు. ఈ భేటీతో ఏపీకి మరో భారీ పెట్టుబడి మార్గం సుగమమైనట్లు తెలుస్తోంది.

# ప్రజలకు కార్పొరేట్ స్థాయి సేవలు..
# రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

**మొదటిపేజీ తరువాయి -** నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పనులను గురువారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, అవినీతి రహిత సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వం స్టాంప్ డ్యూటీని 6 శాతం నుంచి 7.5 శాతానికి పెంచిందని గుర్తు చేసిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం మోపకుండా శాస్త్రీయ విధానంలో భూముల విలువలను సవరించిందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల కనీస విలువను ఎకరానికి రూ.2.75 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.5 లక్షలు, హెచ్‌ఎండీఏ పరిధిలో రూ.10 లక్షలు, ఓఆర్‌ఆర్ పరిధిలో రూ.15 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విలువలపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే వాటిని పరిశీలించి అవసరమైన సవరణలు చేస్తామని చెప్పారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖలో సమూల మార్పులు తీసుకువస్తూ అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి వెల్లడించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 13 క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే నాలుగు సమీకృత భవనాలకు శంకుస్థాపన జరిగిందని, గచ్చిబౌలి కార్యాలయాన్ని ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. త్వరలో కోహెడలో మరో భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమీకృత కార్యాలయాల్లో మినీ మ్యారేజ్ హాల్, విశాలమైన వెయిటింగ్ హాల్స్, మహిళల కోసం ఫీడింగ్ రూమ్స్, చిన్నారుల కోసం క్రెచ్‌లు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక లిఫ్ట్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ప్రజలకు కార్పొరేట్ స్థాయి సేవలు అందించడమే లక్ష్యమని చెప్పారు.భూములకు సంబంధించిన ప్రతి డాక్యుమెంట్‌ను డిజిటలైజేషన్ చేయనున్నట్లు ప్రకటించిన మంత్రి, రెవెన్యూ శాఖలో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వేలాది ఫైళ్లను క్లియర్ చేశామని



వెల్లడించారు.ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు రద్దు సాధ్యం కాదని, అలాంటి నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం పడుతుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం విజయవంతమైందని, నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు.సవరించిన భూముల విలువలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సందేహాలు లేదా ఫిర్యాదుల కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్ 1800 599 4788, వాట్సాప్ నంబర్ 8247619983లను అందుబాటులో ఉంచినట్లు మంత్రి తెలిపారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు

**మొదటిపేజీ తరువాయి -** నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

# పవన్ సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదు

**మొదటిపేజీ తరువాయి -** ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా, ఎక్కడైనా సభ పెట్టుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జనసేన సభకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగానే మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలను ప్రజలు పూర్తిగా తిరస్కరించే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకే తమ ఉనికిని కాపాడుకోవడానికే మళ్లీ ప్రాంతీయ సెంటిమెంట్‌ను వాడుకుంటున్నాయని మం డిప డ్డారు. గతంలో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన ఎంఐఎంతో బీఆర్ఎస్ కలిసి పనిచేయలేదా? అని ఆయన నిలదీశారు. అది తెలంగాణ వ్యతిరేక శక్తులతో పనిచేసినట్లు అవ్వదా? అంటూ ప్రశ్నించారు.రాజకీయ పరిస్థితులను బట్టి తెలంగాణలో పొత్తుపై ముందుకెళ్తామని రామ చందర్ రావు స్పష్టం చేశారు. జనసేనతో పొత్తుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

# చంచల్‌గూడ జైల్లో బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి -** పరామర్శించిన వారిలో ఉన్నారు. జైల్లో ఉన్న సుమన్‌కు పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**అసలు కేసు నేపథ్యం ఏంటి?**

సింగరేణి కాలరీస్ ఆస్తులను ధ్వంసం చేయాలంటూ, రైలు పట్టాలు కోసేయాలంటూ బాల్క సుమన్ ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత ఈ కేసును బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. గడిచిన మే 26న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ.. సింగరేణి కాలరీస్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ అరెస్ట్ చర్యలు చేపట్టారు.

# ఎట్టకేలకు కేరళను తాకిన రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి -** ఆలస్యంగా వచ్చాయి. కేరళ తీరంలో వాతావరణం అనుకూలంగా మారడంతో ఇవి దేశంలోకి ప్రవేశించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. నాలుగు నెలల పాటు సాగే వర్షాకాలానికి ఇది ఆరంభం అని చెప్పవచ్చు. ఈ వార్తతో దేశంలోని రైతులు, మార్కెట్ వర్గాలు, ఆర్థిక నిపుణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.భారత్‌లో వ్యవసాయ రంగం ఎక్కువగా వర్షాలపైనే ఆధారపడి సాగుతోంది. మొత్తం సాగవుతున్న భూమిలో దాదాపు 51 శాతం ప్రాంతానికి ఈ రుతుపవన వర్షాలే ప్రధాన ఆధారం. కోట్లాది మంది ప్రజల జీవనోపాధి, గ్రామీణ ప్రాంతాల ఆదాయం ఈ వానలపైనే ఆధారపడి ఉన్నాయి. రుతుపవనాలు సకాలంలో వస్తేనే పంటల దిగుబడి పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయి. వర్షాల వల్ల గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, దేశ ఆర్థిక వృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.కేరళను తాకిన ఈ రుతుపవనాలు రాబోయే రోజుల్లో దశలవారీగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయి. జులై మధ్య నాటికి దేశం మొత్తాన్ని కమ్ముకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే కొన్ని వారాల పాటు ఇవి ఎంత వేగంగా ముందుకు సాగుతాయనేది చాలా కీలకంగా మారనుంది.

# అమిత్ షాపై వివాదాస్పద వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి -** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై సిలిగురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, హోం మంత్రి అమిత్ షాపై ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఓ న్యాయవాది ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. జూన్ 2న కోల్‌కతాలో జరిగిన నిరసన సభలో మమతా బెనర్జీ మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ జాతీయుడు ఉస్మాన్ హాది హత్య గురించి ప్రస్తావించారు. ఆ హత్య వెనుక కేంద్ర హోం శాఖ ప్రమేయం ఉందనేలా ఆమె సంచలన ఆరోపణలు చేశారు.ఈ వ్యాఖ్యలపై లాయర్ రింకీ సేన్ ఛటర్జీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గత డిసెంబర్‌లో బంగ్లాదేశ్‌లో ఉస్మాన్ హాది హత్య జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఆ హంతకులు మేఘాలయ సరిహద్దు దాటి బెంగాల్‌లోకి రాగా రాష్ట్ర ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. అయితే ఈ హత్య కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకే జరిగిందని మమతా బెనర్జీ ఆరోపించడం సరికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.దీదీ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉండే హిందువుల భద్రతను కూడా ఇవి ప్రమాదంలో పడేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రెచ్చగొట్టేలా మాట్లాడటం చట్టవిరుద్ధమని అన్నారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


# దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి



**మొదటిపేజీ తరువాయి -** సీఎం చంద్రబాబు, మంత్రులు అనిత, కొల్లు రవీంద్రలను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సులో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వానికి ఒక సవాల్ విసిరారు."నేను బియ్యం దొంగతనం చేశానని నాపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు నిజంగా ధైర్యముంటే, నాపై విచారణ జరిపించి నన్ను జైల్లో పెట్టండి. 2029 నాటికి చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా పడిపోతుంది. అంతవరకు మీకు చేతనైతే, దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి" అంటూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం మొదట క్రీడా కోటాను 3 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చిందని, ఆ తర్వాత 382 మంది ఎంపికయ్యారని చెప్పిందని.. కానీ ఇటీవలే ఆటల సంఖ్యను 29 నుంచి ఏకంగా 67 కి పెంచి, అందులో 'బ్రిడ్జ్' (పేకాట) ను కూడా చేర్చారని విమర్శించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను గత 9 నెలలుగా ఎందుకు బహిరంగపరచడం లేదు? ఐఏఎస్ అధికారి సంతకం కూడా లేకుండా ఆ లిస్ట్‌ను ఎలా విడుదల చేశారు.ఇప్పుడు కార్డు గేమ్స్ (పేకాట) ఆడేవారిని ఎంపిక చేయలేదని ప్రభుత్వం ఎందుకు మాట మారుస్తోంది? అని ప్రశ్నించారు.డీఎస్సీ నియామకాల్లో జరిగిన భారీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి హోంమంత్రి అనితను ఒక కవచంలా వాడుకుంటోందని పేర్ని నాని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అరాచకాలపై నోరు మెదపని ప్రభుత్వం.. ప్రతిపక్షాలు డీఎస్సీ స్కామ్‌ను లేవనెత్తినప్పుడు మాత్రం హైపర్‌యాక్టివ్‌గా మారుతోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన 'పాపాలు' చంద్రబాబును, ఆయన మంత్రులను వదిలిపెట్టవని పేర్ని నాని హెచ్చరించారు.

# సాగునీటి ప్రాజెక్టుల పనులపై ప్రభుత్వం దృష్టి

**మొదటిపేజీ తరువాయి -** జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఎత్తిపోతల పథకాలు, రిజర్వాయర్లు, పంప్ హౌస్‌లను పరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నారాయణ పేట జిల్లా మక్తల్‌కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న సీఎం కొడంగల్ – నారాయణపేట ప్రాజెక్టుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం



కోయిల్ సాగర్ ప్రాజెక్టు, కృష్ణా, భీమా నదులపై ప్రతిపాదిత బ్రిడ్జి కమ్ బ్యారేజీలు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. పాలమూరు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా ముఖ్యమంత్రి, మంత్రులు కాట్రావుపల్లిలో ఎత్తిపోతల పథకం, ప్రతిపాదిత బ్యారేజీలపై ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీ వీక్షించారు. సీఎంతో పాటు కర్ణాటక మాజీ మంత్రి బోసురాజు కూడా మక్తల్ చేరుకున్నారు.జోగులాంబ గద్వాల జిల్లాకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరూర్ మండలం గుడ్డందొడ్డి హెలిప్యాడ్ చేరుకున్నారు. గుడ్డందొడ్డి రిజర్వాయర్, జవహర్ లాల్ నెహ్రూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ఫేజ్-1 ను పరిశీలించారు. గుడ్డందొడ్డి రిజర్వాయర్ ప్రస్తుత సామర్థ్యం 1.5 టీఎంసీలు కాగా 15 టీఎంసీలకు పెంచాలని ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై పరిశీలించారు. నెట్టెంపాడు ఫేజ్-1 పంప్ హౌస్ పరిశీలన, ఫొటో ఎగ్జిబిషన్ వీక్షించారు. పాలమూరు ప్రాజెక్టుల పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యంపై వీడియో ప్రదర్శించారు.ఆ తర్వాత హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సాయంత్రం 6 గంటలకు నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిలకు చేరుకున్నారు. అక్కడి మృగవాణి రిసార్ట్ రివర్ ఫ్రంట్ లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కొల్లాపూర్‌లోని సోమశిలలోనే సీఎం బస చేయనున్నారు.నేడు కొల్లాపూర్ మండలంలోని ఎల్లూరు పంప్ హౌస్‌కు సీఎం చేరుకుంటారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ-3 హెడ్ రెగ్యులేటర్ ప్యాకేజీ-2 నార్లాపూర్ రిజర్వాయర్ ప్యాకేజీ-1 డెలివరీ సిస్టర్న్, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లిఫ్ట్-1 పంప్ హౌస్‌లను పరిశీలిస్తారు. నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం రిజర్వాయర్ పరిశీలన అనంతరం మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని కొత్తూరు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం పీఆర్ఎల్ఐలోని కరివెన రిజర్వాయర్ ప్యాకేజీ-14, 15 పనులను పరిశీలిస్తారు. జడ్చర్ల మండలం ఉద్దండాపూర్ హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అక్కడ ప్యాకేజీ 17, 18 పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుంటారు. అనంతరం జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.

vaartha sandhya
RNI TGTEL/25/A5065
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



## ఎల్బీనగర్ లో నిర్వచన్ ది ఫ్యూచర్ స్కూల్ ఘనంగా ప్రారంభోత్సవం

**ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన దర్పల్లి రాజశేఖర్ రెడ్డి**




**ఎల్బీనగర్, జూన్ 4(వార్త సంధ్య ) :** ఎల్బీనగర్ శాతవాహన నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "నిర్వచన్ ది ఫ్యూచర్ స్కూల్" ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా లింగోజిగూడ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి హాజరై స్కూల్ నిర్వాహకులు వెంకట్ రెడ్డి తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ప్లే గ్రూప్ నుంచి 7వ తరగతి వరకు విద్యను అందించే ఈ విద్యాసంస్థను స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, తల్లిదండ్రులు విద్యార్థుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ రాజా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ..నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే విద్యా సంస్థలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆధునిక బోధనా విధానాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంగా స్కూల్ పని చేయాలని సూచించారు .అనంతరం స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలను పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే తమ లక్ష్యమని ఆధునిక విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నరేష్, ప్రిన్సిపాల్ శ్వేత స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్యాకేజ్ -1 పనులను గురువారం పరిశీలించారు.




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) 4 :** ప్యాకేజ్ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీదర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న అజ్మీరా శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

**ఆర్సీహెచ్‌పీ అభివృద్ధికి విశేష సేవలు అందించారని ప్రశంసలు**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 04 (వార్త సంధ్య) :** కొత్తగూడెం ఏరియాలోని ఆర్సీహెచ్‌పీ (ఆర్సిహెచ్పి)లో విశిష్ట సేవలు అందించిన ఎస్.ఈ. (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) అజ్మీరా శ్రీనివాస్ కార్పొరేట్ సెంట్రల్ స్టోర్స్‌కు బదిలీ అయిన సందర్భంగా గురువారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి, ఆర్సీహెచ్‌పీలో అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా ఇంజనీర్ లక్ష్మణమూర్తి హాజరయ్యారు. వక్తలు మాట్లాడుతూ అజ్మీరా శ్రీనివాస్ విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తి పెంపుదలకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. కార్మికులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని అన్నారు. ఆర్సీహెచ్‌పీలో ఆయన సేవలు చిరస్మరణీయమని, నూతన బాధ్యతల్లో కూడా అదే అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు లింగా, యశస్వి, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గట్టయ్య, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి శంకర్ బాబు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి(వార్త సంధ్య) జూన్ 4 :** బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి లకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు.

## గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం



**మంథని జూన్ 04 (వార్త సంధ్య) :** మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్ నాగుల శారద రాజయ్య అధ్యక్షతనా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ప్రజలందరికీ పారిశుధ్యం గురించి మరియు పొడిసెత్త తడిసెత్తా వేరువేరుగా చేసుట విధానం గురించి విద్యుత్తు అవసరాల గురించి మరియు హెల్త్ పరంగా ఆరోగ్యం గురించి మరియు వ్యవసాయ ప్యాడి విత్తన రకాల గురించి ఎరువులు రసాయన మందులు తగ్గించి వాడకం గురించి అన్ని విధాల ప్రజలకు వివరించి అవగాహనగా గ్రామసభ నిర్వహించారు. ఈ యొక్క గ్రామ సభలో పాల్గొన్న ఎంపిడిఓ కే శ్రీజ రెడ్డి, ఎంపిఓ షబ్బీర్ భాషా, రెవెన్యూ డిటీ ఎలక్షన్ రాంబాబు, ఎలక్ట్రిసిటీ ఏఈ సాయి, అగ్రికల్చర్ ఏవో నవ్య, ఏఈఓ మురళి, గ్రామ సర్పంచ్ నాగుల శారద రాజయ్య, ఉపసర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు ముత్యాల లక్ష్మణ్, పల్లె హర్షణ తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కూనంనేనికి బీజేపీ గురించి మాట్లాడే స్థాయి లేదు

**దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేయాలి**

**కొత్తగూడెంలో బీజేపీ గెలిచి చూపిస్తుందని ఓపెన్ ఛాలెంజ్**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 04 (వార్త సంధ్య) :** కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలు రాజకీయ సన్యాసం ఎప్పుడో ఇచ్చారని, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు భారతీయ జనతా పార్టీ గురించి మాట్లాడే స్థాయి లేదని బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. గురువారం లక్ష్మీదేవిపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ ఒక్క ఎమ్మెల్యే సీటు గెలిస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానంటూ కూనంనేని చేసిన వ్యాఖ్యలు ప్రజలను నవ్విస్తున్నాయని అన్నారు. కూనంనేని రెండు సార్లు ఇతర పార్టీల మద్దతుతోనే ఎమ్మెల్యేగా గెలిచారని, స్వతంత్రంగా పోటీ చేసినప్పుడు ప్రజలు ఐదో స్థానానికి పరిమితం చేశారని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నైతిక విలువలను పక్కనబెట్టి కాంగ్రెస్ మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధించిన నాయకుడు బీజేపీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు సిద్ధాంతాలు ప్రజాదరణ కోల్పోయాయని, ఒకప్పుడు కమ్యూనిస్టుల ఆధీనంలో ఉన్న అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం బీజేపీ జెండా ఎగురుతోందని తెలిపారు. బీజేపీని సవాల్ చేసిన అనేక పార్టీలు రాజకీయంగా కనుమరుగయ్యాయని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కూనంనేనికి నిజంగా ప్రజా మద్దతు ఉంటే తన పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. బీజేపీ తరపున మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు పోటీ చేస్తారని, ఆయనను ఓడించగలరా అని ప్రశ్నించారు. జలగం వెంకట్రావు ఓడిపోతే తాము రాజకీయ సన్యాసం చేస్తామని ప్రకటించారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసి, అనంతరం అదే పార్టీ మద్దతుతో మేయర్ పదవిని పొందిన సీపీఐ నాయకులు ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల పేరుతో రోడ్లు తవ్వి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, కొత్త లైన్ల పేరుతో కమిషన్ల కోసం పనులు చేపడుతున్నారని విమర్శించారు. కార్పొరేటర్లకు సరైన గౌరవం లేకుండా అన్ని పనులను ఎమ్మెల్యేనే నిర్వహిస్తున్నారని ఆరోపించిన బైరెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా పదికి కూడా తక్కువ స్థానాల్లో పోటీ చేసే స్థాయిలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ బీజేపీపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు చెరుకు భాగ్యలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోడియం బాల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, పైడిపాటి రవీందర్, సముద్రాల గాయత్రి, రాపాక రమేష్, బలగం శ్రీధర్, దురిశెట్టి కుమార్, తుంపూరి శివ, గుములాపురం సత్యనారాయణ, మీడియా కన్వీనర్ రామారావు తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో స్వేచ్ఛగా మట్టి తవ్వకాలు

**ప్రశ్నిస్తే బెదిరింపులు.. అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?**

**వీరి వెనుక పెద్ద తలకాయ ఉందా?..**

**ఇంత దర్జాగా అక్రమాలకు అండ ఎవరు?**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 04 (వార్త సంధ్య) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో జరుగుతున్న మట్టి తవ్వకాల వ్యవహారం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతోంది. భారీ యంత్రాలతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నా సంబంధిత శాఖలు చూసీ చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ తవ్వకాలపై ప్రశ్నించిన వారిని బెదిరించే స్థాయికి కొందరు వెళ్లడం మరింత చర్చనీయాంశంగా మారింది. "దీనికి ఎమ్మెల్యే పర్మిషన్ ఏమైనా కావాలా?" అంటూ ఎదురుదాడికి దిగుతున్న తీరుపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చట్టం, నిబంధనల కంటే తామే ఎక్కువ అన్న ధోరణిలో వ్యవహరిస్తున్న వీరికి ఇంత ధైర్యం ఎక్కడి నుంచి వస్తోందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మట్టి తవ్వకాలకు సంబంధించి అనుమతులు ఉన్నాయా? ఉంటే ఎవరు మంజూరు చేశారు? లేకపోతే అధికార యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉంది? అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. స్థానికంగా జరుగుతున్న ఈ వ్యవహారం వెనుక ఏదైనా రాజకీయ అండదండలు ఉన్నాయా? లేక పెద్ద తలకాయల ఆశీస్సులతోనే ఈ తవ్వకాలు సాగుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణ రైతు లేదా పేద వ్యక్తి చిన్నపాటి మట్టి పని చేసినా వెంటనే నోటీసులు ఇచ్చే అధికారులు, భారీ స్థాయిలో జరుగుతున్న ఈ తవ్వకాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు లేకపోతే భయం ఎందుకు? అనుమతులు ఉంటే బహిరంగంగా చూపించకుండా ఎందుకు తప్పించుకుంటున్నారు? ప్రశ్నించిన వారినే బెదిరించడం వెనుక అసలు రహస్యం ఏమిటి? అనే చర్చ ప్రస్తుతం చంద్రుగొండ మండలంలో హాట్‌టాపిక్‌గా మారింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల అనుమానాలకు తెరదించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రజలు లేకుండానే ప్రజాపాలన గ్రామసభ..!

**16వ డివిజన్‌లో ఏకపక్షంగా సభ నిర్వహించారంటూ కాంగ్రెస్ నేత ఆగ్రహం**

**ప్రజలు రాకముందే ప్రజాపాలన ముగిసిందా..?**

**డివిజన్‌లో గ్రామసభపై రాజకీయ దుమారం**

**ప్రజల సమస్యలు పక్కనపెట్టి తూతూమంత్రంగా గ్రామసభ..?**

**ప్రజాపాలన సభా.. లేక పేరుకే కార్యక్రమమా..?**

**ప్రజల గోడు వినకుండానే గ్రామసభ ముగింపు..!**

**ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే కుట్రగా భావించాల్సి వస్తోందని వ్యాఖ్య**




**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 04 (వార్త సంధ్య) :** రామవరం 16వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ వివాదానికి దారితీసింది. ప్రజల భాగస్వామ్యం లేకుండానే గ్రామసభను నిర్వహించి ముగించడంపై కాంగ్రెస్ పార్టీ 16వ డివిజన్ అధ్యక్షురాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిన వేదికగా ఉండాల్సిందని ఆమె పేర్కొన్నారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవని తెలిసినా ప్రజలకు సరైన సమాచారం అందకుండా సభను నిర్వహించడం వల్ల అనేక మంది ప్రజలు హాజరు కాలేకపోయారని తెలిపారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాల కోసం అర్హులైన ప్రజలు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే అవకాశాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసభలో ప్రజల సమస్యలపై చర్చించకుండా కార్యక్రమం ముగిసిందని ప్రకటించడం వెనుక ఉన్న ఉద్దేశ్యంపై ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజాపాలన కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరవేయడమేనని, అలాంటి కార్యక్రమాన్ని ఏకపక్షంగా నిర్వహించడం వల్ల ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిర్లక్ష్యంగా నిర్వహించడం వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇప్పటికైనా మరోసారి గ్రామసభ నిర్వహించి, డివిజన్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్, వార్డు అధికారులను కోరారు. ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌కు ఘన సన్మానం



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్, వైస్ చైర్మన్ పరుచూరి మురళిలకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో 'స్పీక్' (సొసైటీ ఫర్ పొలిటికల్ ఎంపవర్మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్) సంస్థ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. అన్నే సత్యనారాయణ, డాక్టర్ గోపాలం విద్యాసాగర్, అట్టేపల్లి రామప్రభు నేతృత్వంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి కమ్మ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శాలువాలు కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. నాయకులు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటైన ఈ కార్పొరేషన్ ద్వారా సమాజంలోని పేదవారికి ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చైర్మన్ తగు చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురళీకృష్ణ, సాయిబాబా చౌదరి, తూము వినయ్, దోనేపూడి చక్రపాణి, వాసిరెడ్డి నరేష్, మన్నె నాగమల్లేశ్వరి, చిట్టి వీరయ్య, రమేష్, విజయ సారధి పాల్గొన్నారు. అలాగే తార్నాక కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ హరి చౌదరి, కొణిదల లక్ష్మీనారాయణ, ఉపేంద్ర, మల్లిబాబు, వీరబాబు, వాసు తదితరులు పాల్గొని నూతన కమిటీకి తమ మద్దతును ప్రకటించారు.


## కుటుంబ కలహాలు భార్య గొంతు కోసి చంపిన భర్త



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:** కుటుంబ కలహాల కారణంగా ఓ భర్త తన భార్యను దారుణంగా హత్య చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు మరియు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లమ్మబండలోని కేటీఆర్ కాలనీకి చెందిన సుమేరా బేగం (23)కు బోరబండకు చెందిన షేక్ రహీమ్‌తో జనవరి 2024లో వివాహమైంది. పెళ్లయినప్పటి నుండి ఈ దంపతులు కూకట్‌పల్లి కైత్లాపూర్‌లోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నారు. అయితే, వివాహం జరిగిన నాటి నుండి వీరి మధ్య కుటుంబ విషయాలపై నిరంతరం గొడవలు జరుగుతుండేవి. పెద్దల సమక్షంలో పలుమార్లు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ రహీమ్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ క్రమంలోనే గురువారం ఉదయం దంపతుల మధ్య తీవ్రమైన వాగ్వాదం జరిగింది. ఆగ్రహానికి లోనైన షేక్ రహీమ్ ఇంట్లో ఉన్న కత్తితో సుమేరా బేగం గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. గమనించిన స్థానికులు వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసుల ద్వారా విషయం తెలుసుకున్న మృతురాలి సోదరి అస్మా అంజుమ్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, తన చెల్లెలిని భర్తే కావాలని ప్లాన్ ప్రకారం హత్య చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు షేక్ రహీమ్‌ను ఇప్పటికే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణలో బీసీని డిప్యూటీ సీఎం గా ప్రకటించి సామాజిక న్యాయం పాటించాలి

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జెకి లేఖ రాసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూన్ 4 :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గం అయినప్పటికీ అధికార పదవుల్లో వారికి తగిన ప్రాధాన్యత దక్కడం లేదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని గుర్తించి ఒక బీసీ నాయకుడిని డిప్యూటీ ముఖ్యమంత్రిగా నియమించాలని కోరుతూ రాహుల్ గాంధీ కి లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో, పార్టీ బలోపేతంలో, ప్రజా ఉద్యమాల్లో బీసీల పాత్ర కీలకమైనప్పటికీ వారికి తగిన స్థాయిలో రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో వెనుకబాటు కనిపిస్తోందన్నారు.ఎలాగూ ముఖ్యమంత్రి పదవి బీసీలకు దక్కే పరిస్థితి కనిపించడం లేదని,కనీసం డిప్యూటీ ముఖ్యమంత్రి పదవినైనా బీసీ వర్గానికి కేటాయించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను చాటుకోవాలని ఆయన కోరారు.బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపు, ప్రాతినిధ్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కామారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులుగా పిట్ల స్వామి ఏకగ్రీవ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 4 ( వార్త సంధ్య ) :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కామారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులుగా పిట్ల స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా పిట్ల స్వామి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజు సుర స్రవంతి , మల్లం వెంకటేశ్వర్లు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొడిప్యాక సాయిరాం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించడంతో పాటు, సంస్థ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తాను" అని ఆయన పేర్కొన్నారు.

# కర్ణంగూడను జిల్లాకు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

## - ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభలో పిలుపు



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, వార్త సంధ్య:** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుద్ధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్విమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలి గ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి: కర్నె ప్రభాకర్, దాసోజు శ్రావణ్




**హైదరాబాద్, జూన్ 4 (వార్త సంధ్య):** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల కమిటీ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ హాజరై తమ అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించిందని మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు, గౌరవాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని వ్యతిరేకించిన తెలుగుదేశం, వైఎస్సార్సీపీ, సీపీఎం వంటి పార్టీలను ఉద్యమకారుల సమావేశాలకు ఆహ్వానించడం సమంజసం కాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో 610 మంది ఉద్యమకారులను గుర్తించి ఆదుకున్నామని, 582 మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించామని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మరిన్ని ఉద్యమకారులు ఉంటే వారిని గుర్తించి సంక్షేమ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ జీవో 679 ద్వారా ఏర్పాటు చేసిన ఉద్యమకారుల కమిటీకి స్పష్టమైన కార్యాచరణ లేదన్నారు. ఉద్యమకారులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బీఆర్ఎస్ సూచించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కె. కిశోర్ గౌడ్, విద్యాసాగర్, వై. సతీష్ రెడ్డి, రాఘవేంద్ర యాదవ్, అంజన్ రావు, రవి నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా రెండు జాతీయ రహదారుల విస్తరణ

## రూ. 7,597.16 కోట్ల అంచనా వ్యయంతో పనులు

## ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ కమిటీలో ఆమోదం తెలిపిన కేంద్రం

## దాదాపు 190 కిలోమీటర్ల వరకు నాలుగు వరుసల రోడ్డు



గంటకు 100 కిలోమీటర్లు ప్రయాణించేలా డిజైన్‌కొత్తగా రెండు జాతీయ రహదారుల విస్తరణరోడ్ల అభివృద్ధిలో భాగంగా రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పలు ప్రతిపాదనలు పంపించింది. వాటిలో తాజాగా రెండు కొత్త జాతీయ రహదారులకు కేంద్రం అనుమతినిచ్చింది. బుధవారం ప్రధాని అధ్యక్షతన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్? కమిటీ ఆమోదం దానికి తెలిపింది. ఆర్మూర్?-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్(ఎన్‌హెచ్-563) సెక్షన్లను అభివృద్ధి చేయనున్నారు. అయితే ఈ రహదారుల అభివృద్ధి పనుల కోసం గత ఆర్థిక సంవత్సరంలోనే అవసరమైన ప్రక్రియను ఎన్‌హెచ్ఏఐ ఏర్పాటు చేసింది. తాజాగా కేంద్రం వీటికి ఆమోదం తెలపటంతో పనులు ప్రారంభం కానున్నాయి.రద్దీ తక్కువ : ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563) ఈ రెండు జాతీయ రహదారులను ఏర్పాటు చేయటానికి ముఖ్య కారణాలు ఉన్నాయి. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల ఈ మార్గం నిజామాబాద్?, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల మీదుగా వెళుంది. అక్సాంపూర్, కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి, లక్షెట్టిపేట, మంచిర్యాల వంటి ప్రధాన ప్రాంతాలు ఈ మార్గంలోనే ఉన్నాయి. అలాగే జగిత్యాల-కరీంనగర్ పరిధిలో పోతారం, గంగాధర్, కరీంనగర్ వంటి ప్రాంతాలు ఉన్నాయి. దీంతో ఇక్కడ రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను అధికమించటానికే ప్రస్తుతం ఈ రెండు జాతీయ రహదారులను ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం ఇక్కడ బైపాస్ రోడ్లను నిర్మించనున్నారు. ఈ రెండు జాతీయ రహదారులను విస్తరించటంతో ఇక్కడ రాకపోకలు అంతరాయం కలగకుండా వేగం పుంజుకుంటుంది. అలాగే ఈ రోడ్లను గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా ఇప్పటికే డిజైన్ చేశారు.రెండు పద్ధతుల్లో విస్తరణ పనులు : వీటిని మొత్తం మూడు ప్యాకేజీలుగా విభజించి అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారు. ఆర్మూర్?-జగిత్యాల-మంచిర్యాల రహదారి పనులను హ్యామ్? పద్ధతిలో, జగిత్యాల-కరీంనగర్ రోడ్డును బీవోటీ పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ రెండింటినీ రూ. 7,597.16 కోట్ల అంచనా వ్యయంతో దాదాపు 190 కిలోమీటర్ల పరిధి వరకు నాలుగు వరుసల రోడ్డును విస్తరించనున్నారు. దీంతో ఆర్మూర్?-మంచిర్యాల మధ్య ప్రయాణ సమయం తగ్గనుంది.అనుసంధానత ఇలా: ప్రధానమంత్రి గతి శక్తి పథకానికి అనుగుణంగా రూపొందించిన ఈ రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులు 5 ఆర్థిక కేంద్రాలు, 7 సామాజిక కేంద్రాలు, 8 లాజిస్టిక్స్ హబ్‌లకు అనుసంధానం చేయనున్నాయి.ఆర్థిక కేంద్రాలు : సిద్ధిపేట, వరంగల్ అర్బన్ ఎస్?ఈజెడ్?లు, నిజామాబాద్ సిద్ధిపేటలో ఉన్న మెగా ఫుడ్ పార్కులు అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫిషింగ్- సీఫుడ్ క్లస్టర్.సామాజిక కేంద్రాలు : వేములవాడ, కొండగట్టు, నగునూర్ కోట, ధర్మపురి, కాళేశ్వరం, లోయర్ మానేర్ డ్యామ్, ఖిలా కోట.రైల్వే స్టేషన్లు : నిజామాబాద్, లింగంపేట్-జగిత్యాల్, పెద్దపల్లి, కోరుట్ల, మంచిర్యాలు, పొద్దూరు, గంగాధర, కరీంనగర్.ఆర్ఆర్ఆర్ ఉత్తర విభాగానికి టెండర్లు : గత నెల 20వ తేదీన రెండు ప్యాకేజీలుగా విభజించిన ఆర్ఆర్ఆర్ (రీజనల్ రింగ్‌రోడ్) ఉత్తర భాగంలోని పనులకు ఎన్‌హెచ్ఏఐ టెండర్లను ఆహ్వానించింది. సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి సిద్ధిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ వరకు 83.518 కిలోమీటర్ల మేర ప్యాకేజీ-1కి టెండర్లు ఆహ్వానించారు. ప్యాకేజీ-2 కోసం, ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా తంగడపల్లి వరకు 78 కిలోమీటర్లు బిడ్‌ల సమర్పణకు గడువు జూలై 7గా నిర్ణయించారు. గత నెలలో, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ లో ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు తుది ఆమోదం తెలిపింది.

# యూకేలో ఉద్యోగాలంటూ ఎర - ప్రముఖ యూట్యూబర్ రమా నందన దంపతులపై కేసు



గత ఏడాది నవంబరులో ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు - డెస్టినీ కన్సల్టెన్సీ పేరిట ఉద్యోగాలు, వీసా రెన్యువల్ పేరుతో పలువురి నుంచి పెద్ద మొత్తంలో వసూలుప్రముఖ యూట్యూబర్, 'నందూస్ వరల్డ్' ఛానల్ నిర్వాహకురాలు రమా నందన దంపతుల మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. డెస్టినీ కన్సల్టెన్సీ పేరిట వీరు ఉద్యోగాలు, వీసా రెన్యువల్ పేరుతో పలువురి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసి ముఖం చాటేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో గత ఏడాది నవంబరులో ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశారు. ఈ విషయం ఆలస్యంగా బయటకు వచ్చింది.యూకేలో స్థిరపడ్డ రమా నందన దంపతులు : గుంటూరుకు చెందిన జాగర్లమూడి మధుకర్, అన్నే రమా నందన దంపతులు యూకేలో స్థిరపడ్డారు. 'నందూస్ వరల్డ్' పేరుతో రమా నందన యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తోంది. ఆమె ఫ్యామిలీ వ్లాగ్స్ చేస్తుంటారు. వీరు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్, తదితర ప్రాంతాల్లో డెస్టినీ కన్సల్టెన్సీ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. విద్య, ఉపాధి నిమిత్తం యూకే వెళ్లే వారి కోసం వీటిని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొత్తూరుకు చెందిన శివ క్రాంతి కుమార్ లండన్‌లో చదువుకునే సమయంలో మధుకర్ పరిచయం అయ్యాడు. అక్కడ కొన్నాళ్లు ఉద్యోగం చేసి, తిరిగి ఇబ్రహీంపట్నం వచ్చారు. అతని భార్య వినీల కూడా లండన్‌లోనే చదువుకుంది. వీరికి ఇక్కడే వివాహమైంది.మధుకర్ సూచించిన ఖాతాలకు రూ. 15 లక్షలు : వీసా రెన్యువల్‌తో పాటు భార్య వినీలకు సీవోఎస్ (సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్‌షిప్), ఉద్యోగ అవకాశం కోసం శివక్రాంతి మధుకర్‌ను సంప్రదించారు. గుంటూరులోని డెస్టినీ కన్సల్టెన్సీ కార్యాలయానికి వెళ్లాలని, అక్కడ తన తండ్రి మోహన్‌రావు ఉంటారని, మొత్తం రూ. 15 లక్షలు అవుతుందని చెప్పాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేసి పదవీ విరమణ చేసిన మధుకర్ తండ్రి హరిబాబును గుంటూరులో 2023లో శివక్రాంతికుమార్ కలిశారు. డబ్బులను రెండు ఖాతాలకు బదిలీ చేయాలని వివరాలను మధుకర్ వాట్సాప్‌లో పంపించాడు. వ్యక్తిగత రుణంతో పాటు బంధువుల నుంచి డబ్బును సమకూర్చుకున్నారు. హరిబాబును తీసుకుని, ఇబ్రహీంపట్నంలోని బ్యాంకుకు వెళ్లి అక్కడి నుంచి మధుకర్ సూచించిన ఖాతాలకు రూ. 15 లక్షలు బదిలీ చేశారు.నగదు చెల్లించి రెండు నెలలు అయినా వీసా రెన్యువల్, సీవోఎస్ జాడ లేకపోవడంతో శివక్రాంతి ఒత్తిడి చేశాడు. అగార్డ్ సొల్యూషన్స్ పేరుతో మధుకర్ సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్‌షిప్‌ను పంపించారు. దీనిపై ఆ కంపెనీలో ఆరా తీయగా దాని యజమాని ఫైజల్, కొంత కాలం వేరే దేశంలో ఉన్నానని, ఆ సమయంలో తన పేరుతో మధుకర్ తప్పుడు లేఖ ఇచ్చి ఉండొచ్చని సమాధానమిచ్చారు. అప్పటి నుంచి ఉద్యోగం వద్దని, కనీసం డబ్బులు అయినా ఇవ్వమని గట్టిగా నిలయదీయడంతో రూ. 2 లక్షలు మాత్రమే తిరిగి ఇచ్చారు. దీంతో గత ఏడాది నవంబరులో శివక్రాంతి ఫిర్యాదు చేయగా ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ1గా మధుకర్, ఏ2గా రమా నందన, ఏ3గా మోహన్‌రావులను చేర్చారు. వీరికి విచారణ నిమిత్తం పోలీసులు నోటీసులు పంపించినా స్పందన లేదు.ఒకొక్కరి నుంచి రూ. 20 లక్షలు : ఈ కేసును క్వాష్ చేయాలని నిందితులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇది విచారణ దశలో ఉంది. ఏపీ, తెలంగాణతో పాటు గుజరాత్, రాజస్థాన్, బీహార్, తదితర రాష్ట్రాలకు చెందిన పలువురు బాధితులు ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఒక్కొక్కరి నుంచి రూ. 20 లక్షలు చొప్పున వసూలు చేసినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఈ ఆరోపణలపై యూట్యూబర్ రమా నందన ఆమె ఛానల్‌లో వివరణ ఇచ్చారు. 'తమ కుటుంబం గురించి కొందరు వ్యక్తిగత కక్షతో నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కొందరు వ్యక్తులపై యూకేలో చట్టపరంగా చర్య తీసుకున్నామన్నారు. ఇక్కడి నుంచి భారత్ వెళ్లి.. పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నాపైన, నా భర్తపైన ఇండియాలో ఎటువంటి కంపెనీలు లేవని, మా పేర్లు చెప్పి కొందరు ఇండియాలో సొమ్ము చేసుకుంటున్నారని ఆమె అన్నారు. మా కంపెనీ పేర్లను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. ఇటువంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండండి' అని వివరించారు.

# 'నా కొత్త స్నేహితురాలు ఇదిగో'

## ఎక్స్ వేదికగా పరిచయం చేసిన సీఎం చంద్రబాబు!

## ఐ మేడ్ ఏ లిటిల్ ఫ్రెండ్ టుడే అంటూ చంద్రబాబు పోస్ట్

## నెటిజన్ల కామెంట్లు, లైక్‌లతో చంద్రబాబు సోషల్ మీడియా హ్యాండిల్స్ షేక్



సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి చంద్రబాబు యాక్టివ్‌గా ఉంటుంటారు! రోజువారీ కార్యకలాపాలను పంచుకుంటుంటారు. కాకపోతే రోజూ పెట్టుబడులు, సమీక్షల గురించే పోస్టులు వస్తుంటాయి. అలాంటి చంద్రబాబు సోషల్ మీడియా ఖాతాలో "ఐ మేడ్ ఏ లిటిల్ ఫ్రెండ్ టుడే" అంటూ బుధవారం కనిపించిన ఓ పోస్ట్ అభిమానులు, నెటిజన్లను తెగ ఆకర్షించేసింది. ఆ పోస్ట్‌కు ఓ వీడియోను కూడా ట్యాగ్ చేశారు సీఎం. ఆ వీడియోలోని చిన్నారినే కొత్తఫ్రెండ్‌గా పరిచయం చేశారు. ఇప్పుడీ ఈ పోస్ట్ నెటిజన్ల కామెంట్లు , లైక్‌లతో చంద్రబాబు సోషల్ మీడియా హ్యాండిల్స్‌ను షేక్ చేస్తున్నాయి.వీడియోలో చంద్రబాబు ఆ పాపను ముద్దుచేయడం, ఆ చిన్నారి కూడా బోసినవ్వుతో ఆయణ్ని ఆప్యాయంగా చూడడం నెటిజన్లను ఆకట్టుకుంది. కొత్త ఫ్రెండ్స్‌కు కామెంట్లు, లైక్‌ల రూపంలో అభిమానులు ఆల్‌దిబెస్ట్ చెప్పేశారు. ఆంధ్రప్రదేశ్ మీ చేతుల్లో సంతోషంగా ఉందని, కల్లాకపటం తెలియని పాప చెప్తోందంటూ కొందరు కాంమెట్ చేశారు. ఇద్దరు పసిపిల్లలు కబుర్లు చెప్పుకుంటున్నట్టు ఉందని మరికొందరు సరదా కామెంట్స్ పెట్టారు. స్నేహానికి ఏజ్‌బార్ ఉండదంటే ఇదేనేమో అంటూ కొందరు చమత్కరించారు.సీఎం చంద్రబాబు బుధవారం గుంటూరు పర్యటన సందర్భంగా ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. తక్కెళ్లపాడులోని లలిత ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రికి, డాక్టర్ రాఘవశర్మ, డాక్టర్ విజయ కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాఘవశర్మ మనవరాలిని చంద్రబాబు ఎత్తుకుని ముద్దు చేశారు. ఆ తర్వాత వాళ్ల అమ్మ ఎత్తుకోవటానికి చేతులు చాపినా వెళ్లలేదు. చిరునవ్వులు చిందిస్తూ సీఎం వద్దే ఉండిపోయింది. దీంతో ముఖ్యమంత్రి ఆ పాప తీరుపై ముగ్ధులయ్యారు. ఎంతలా అంటే కార్యక్రమం అనంతరం 'నాకు ఇవాళ కొత్త స్నేహితురాలు దొరికిందని' చంద్రబాబు ఎక్స్ వేదికగా వీడియో పోస్ట్ చేశారు. అంతకుముందు చంద్రబాబు లలితా గ్రూప్ నూతనంగా నిర్మించిన 600 పడకల ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రిలోని ముఖ్యమైన విభాగాలను పరిశీలించారు. అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని పరిశీలించి పనితీరు, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఆధునిక వైద్యపరికరాలు, ఏఐ సాంకేతికత వినియోగం, ఆన్‌లైన్‌లో రోగుల హెల్త్ రికార్డులు వంటి అంశాలపై ఆరా తీశారు. 32 విభాగాల్లో ఒకేచోట వైద్యసేవలు అందించేలా హాస్పిటల్ ను నిర్మించిన యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. లలితా ఆసుపత్రి ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందాలని చంద్రబాబు ఆకాంక్షించారు.ఆరోగ్యవంతులైన ప్రజలు సంపన్నమైన దేశాన్ని నిర్మిస్తారని చంద్రబాబు పేర్కొన్నారు. రూ.వేల కోట్లు, ప్యాలెస్‌లు ఉన్నా ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదని స్పష్టంచేశారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ స్థాపనే లక్ష్యంగా రాష్ట్రంలో సంజీవని ప్రాజెక్టు తీసుకువచ్చామని చెప్పారు. డిజిటల్ ఆరోగ్యకార్డుల ద్వారా ప్రపంచంలోని విజ్ఞానాన్ని, మంచి విధానాలను తీసుకొచ్చి 42 పరీక్షలు ఇంటివద్దే చేసి అక్కడే వైద్యం అందించేలా సంజీవని పనిచేస్తుందన్నారు. ప్రివెంటివ్, ప్రెడిక్టివ్, క్యూరేటివ్ విధానానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు వివరించారు.మనిషికి ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని చంద్రబాబు తెలిపారు. ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే లాభం ఉండదన్నారు. ఆహారమే ఔషధం కావాలని చెప్పారు. వంటిల్లు మందుల దుకాణంలా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. మన తిండి, పరిసరాలు, ఆలోచించే విధానం, అలవాట్లు, వ్యాయామం ఆరోగ్యాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడతాయని వివరించారు. ఏపీని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలనేది తన ఆశయమని వెల్లడించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ సొసైటీ రావాలంటే అన్ని వర్గాలూ కలిసి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు







అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

**1 / 5**

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

**2 / 5**

నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**3 / 5**

అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

**4 / 5**

అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రిజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

**3 / 6**

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

**4 / 6**

ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.

**5 / 6**

ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

**ఈ వివరాలను తెలుసుకోండి..**

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

**వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..**

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల ఉద్యోగాలు పోతాయనేది అబద్ధం

### ఏఐ గురించి ఎన్విడియా బాస్ భరోసా!




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచాన్ని మింగేస్తుందని, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల కోడింగ్ ఉద్యోగాలను ఖతం చేస్తుందని వస్తున్న వార్తలపై టెక్ దిగ్గజం ఎన్వీడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయనే ప్రచారం పచ్చి అబద్ధమని ఆయన తేల్చి చెప్పారు. ఐటీ రంగంలో లేఆఫ్స్ భయంతో వణికిపోతున్న టెక్కీలకు ఆయన మాటలు పెద్ద ఊరటనిస్తున్నాయి.సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మునుపటి కంటే బిజీ!చాలామంది ఏఐ వస్తే కోడింగ్ అవసరం ఉండదు అని భ్రమపడుతున్నారు. కానీ తన సొంత సంస్థ ఎన్వీడియాలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉందని హువాంగ్ వెల్లడించారు. తమ దగ్గర అత్యంత అధునాతన ఏజెంటిక్ ఏఐ సిస్టమ్స్ వాడుతున్నప్పటికీ, తమ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మునుపటి కంటే ఇప్పుడు చాలా బిజీగా ఉన్నారని ఆయన తెలిపారు. ఏఐ అనేది మనిషికి ప్రత్యామ్నాయం కాదని, అది కేవలం మనిషి పని సామర్థ్యాన్ని పెంచే ఒక పరికరం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.బోరింగ్ పనులు ఏఐకి.. క్రియేటివిటీ మనకి!సాధారణంగా రోజువారీ చేసే రొటీన్ కోడింగ్ పనులను ఏఐ వేగంగా పూర్తి చేస్తుంది. దీనివల్ల ఇంజనీర్లకు మరింత క్లిష్టమైన ప్రాజెక్టులు, కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టే సమయం దొరుకుతుందని హువాంగ్ అంటున్నారు.ఏఐ ఇంజనీర్ల పనిని తగ్గించడం లేదు.. బదులుగా వారు చేయగలిగే పని పరిధిని పెంచుతోంది.ఇంజనీర్లు ఇప్పుడు మరింత వేగంగా కొత్త ఫీచర్లను విడుదల చేస్తున్నారు.ఏఐ పనులను సులభతరం చేసి డెవలపర్లను మరింత చురుగ్గా మార్చింది. భవిష్యత్తు లో నైపుణ్యాలదే రాజ్యంటెక్ ప్రపంచం లో జూనియర్ లెవల్ ఉద్యోగాలపై లేఆఫ్స్ ప్రభావం ఉంటుందని కొందరు హెచ్చరిస్తున్నప్పటికీ, హువాంగ్ సానుకూల కోణాన్ని చూపిస్తున్నా రు. భవిష్యత్తులో కేవలం కోడింగ్ రాయడమే కాకుండా.. ఏఐ సిస్టమ్స్ నిర్వహణ, సిస్టమ్ ఆర్కిటెక్చర్, క్రియేటివ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి నైపుణ్యాలకు భారీ డిమాండ్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. టెక్కీలు భయపడాల్సిన పని లేదని, ఏఐతో కలిసి ప్రయాణించడం నేర్చుకుంటే కెరీర్‌లో తిరుగుండదని జెన్సన్ హువాంగ్ మాటలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత ఐటీ రంగ పరిస్థితుల్లో నిత్యం కోడింగ్‌తో కుస్తీ పట్టే డెవలపర్లకు ఇది నిజంగా పెద్ద రిలీఫ్ అని టెక్ నిపుణులు భావిస్తున్నారు. ఏఐ అనేది ఒక విప్లవం, దానిని అందిపుచ్చుకున్న వారు మాత్రమే రాబోయే రోజుల్లో విజేతలుగా నిలుస్తారు. టెక్నాలజీ మారుతున్న కొద్దీ మనం కూడా మన నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవడమే అసలైన పరిష్కారం.మొత్తంగా చూస్తే.. గతంలో కంప్యూటర్లు వచ్చినప్పుడు కూడా టైపిస్టుల ఉద్యోగాలు పోతాయని భయపడ్డారు, కానీ అవి కోట్లాది కొత్త ఉద్యోగాలను సృష్టించాయి. అదేవిధంగా, ఏఐ కూడా సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రంగంలో సరికొత్త అవకాశాలను తెచ్చిపెడుతుంది. ముఖ్యంగా 'ప్రాంప్ట్ ఇంజనీరింగ్' మరియు 'ఏఐ ఇంటిగ్రేషన్' వంటి కొత్త విభాగాల్లో లక్షలాది మందికి ఉపాధి లభించనుంది. అందుకే టెక్కీలు నిరాశ చెందకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకుంటే, ఈ ఏఐ విప్లవం వారి కెరీర్‌కు శాపం కాకుండా ఒక గొప్ప వరంగా మారుతుంది.

# బెంగళూరుకు బిగ్ షాక్

### మంగళూరుకు వెళ్లిపోతున్న ఐటీ కంపెనీలు

### భారత సిలికాన్ బీచ్‌గా కొత్త నేమ్



12 సంవత్సరాలుగా సింగపూర్‌లో పనిచేస్తున్న ఇంజనీర్ ఆదిత్య జీవితంలో ఒక కీలక మలుపు చోటు చేసుకుంది. అమెరికాకు చెందిన ప్రముఖ ఆడియో సొల్యూషన్స్ సంస్థ దీశీంవ ౹ాతీశీటవంంఅశీఖుశ్రీ అతనికి ఒక ప్రత్యేక బాధ్యతను అప్పగించింది. అదేంటంటే పూర్తిగా కొత్త ఉత్పత్తి శ్రేణిని మొదటి నుంచి నిర్మించడమే కాకుండా.. అమెరికా వెలుపల కంపెనీ స్థాపించే తొలి యూనిట్‌కు సరైన స్థలాన్ని ఎంపిక చేయడం. మొదట కంపెనీ సూచన ఏంటంటే బెంగళూరు. కానీ ఆదిత్యకు అక్కడి వాస్తవ పరిస్థితులు బాగా తెలుసు. తీవ్రమైన ట్రాఫిక్, పెరుగుతున్న జీవన వ్యయం, అధిక ఉద్యోగ మార్పిడులు వంటి అంశాలు దీర్ఘకాలిక పనులకు అడ్డంకిగా మారతాయని ఆయన నమ్మారు. అందుకే ఆయన ఒక భిన్నమైన ప్రతిపాదన చేశారు. కర్ణాటక తీరంలోని మంగళూరు గురించి చెప్పాడు. సాంప్రదాయంగా మంగళూరు ఆర్థిక వ్యవస్థ శుద్ధి కర్మాగారాలు, షిప్పింగ్, మత్స్యకార రంగం, వ్యవసాయం చుట్టూ తిరిగింది. కానీ ఉడిపి జిల్లా కర్కల సమీపంలో పెరిగిన ఆదిత్యకు ఈ ప్రాంతంలోని ప్రతిభ, జీవన నాణ్యత, ప్రశాంత వాతావరణం మీద పూర్తి నమ్మకం ఉంది. తక్కువ ట్రాఫిక్, శుభ్రమైన గాలి, సమతుల్య జీవితం.. ఇవన్నీ ఐటీ నిపుణులను ఆకర్షించే అంశాలుగా నమ్మాడు. నవంబర్ 2024లో లింక్డ్‌ఇన్ ద్వారా నియామక ప్రక్రియ ప్రారంభమైంది. మంగళూరు, ఉడిపి ప్రాంతానికి చెందిన కానీ ఇతర నగరాల్లో పనిచేస్తున్న నిపుణులను ప్రత్యేకంగా సంప్రదించారు. ఫలితం ఆశ్చర్యకరంగా వచ్చింది. కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశం, కొత్త ఉత్పత్తిని మొదటి నుంచీ నిర్మించే ఛాన్స్, మంచి జీతం ఇలా ఇవన్నీ వారిని ఆకర్షించాయి. బెంగళూరు ట్రాఫిక్ కష్టాలకు చెక్..ఇకపై నిమిషాల్లోనే ఆఫీసుకు.. రూ. 120 కోట్లతో బెల్లందూర్ మెట్రోస్టేషన్ రెడీ.. జనవరి 2025 నాటికి ఆదిత్య భారత్‌లో బోస్ ప్రొఫెషనల్ రెండో ఉద్యోగిని నియమించారు. అదే సంవత్సరం చివరికి బృందం 50 మందికి చేరింది. నేడు ఈ బృందం మంగళూరులోని కొట్టారా చౌక్‌లో ఉన్న ఆధునిక కార్యాలయం నుంచి అమెరికా మార్కెట్ కోసం కీలక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తోంది. బోస్ ప్రొఫెషనల్ ఒక్కటే కాదు. ఇటీవలి సంవత్సరాల్లో మంగళూరు, ఉడిపి, దక్షిణ కన్నడ జిల్లాల్లో వందలాది ఐటీ కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించాయి. గత రెండు సంవత్సరాల్లో ఈ ప్రాంత ఐటీ ఆదాయం రూ.3,200 కోట్ల నుంచి దాదాపు రూ.5,000 కోట్లకు చేరుకుంది. ఇందులో సుమారు రూ.3,000 కోట్లు నిపుణుల జీతాల రూపంలో స్థానిక ఆర్థిక వ్యవస్థలోకి ప్రవహిస్తున్నాయి. 2034 నాటికి ఈ ప్రాంత ఐటీ ఆదాయాన్ని రూ.45,000 కోట్లకు చేర్చాలని, ఉద్యోగులను 50 వేల నుంచి 2 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడేళ్లలోనే దాదాపు 100 మిలియన్ డాలర్ల విలువైన గ్లోబల్ కొనుగోళ్లు జరగడం ఇక్కడి టెక్నాలజీ నాణ్యతకు నిదర్శనం. తక్కువ ఆఫీస్ అద్దెలు, చౌకైన గృహాలు, సరసమైన విద్య, 15 నిమిషాల నగరం'గా పేరొందిన ప్రయాణ సౌలభ్యం.. ఇవన్నీ మంగళూరును ప్రత్యామ్నాయంగా నిలబెడుతున్నాయి. బెంగళూరులో జరిగిన తప్పులను పునరావృతం కాకుండా నియంత్రిత అభివృద్ధి జరగాలని స్థానిక వ్యవస్థాపకులు కోరుతున్నారు. ఒకప్పుడు ఉద్యోగాల కోసం బయటకు వెళ్లిన యువత ఇప్పుడు తిరిగి స్వస్థలానికి వస్తోంది. ఈ మార్పే మంగళూరు-ఉడిపి తీరాన్ని నిజమైన భారతదేశ సిలికాన్ బీచ్ గా మార్చుతోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఐటీ ఉద్యోగం వదిలి వ్యవసాయం




### పదేళ్ల తర్వాత మాజీ ఇంజనీర్ గుండె చప్పుడు!

ఐటీ ఉద్యోగం వదిలేసి వ్యవసాయం చేస్తా అనడం ఈ మధ్య ఓ ఫ్యాషన్ అయిపోయింది. కానీ, అలా వెళ్లిన వాళ్లందరూ సక్సెస్ అయ్యారా? అంటే లేదనే చెప్పాలి. ఇదే కఠోర వాస్తవం. ఇదే కోవలో, 14 ఏళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసిన ఓ వ్యక్తి, గత 10 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నారు. ఈ పదేళ్లలో వ్యవసాయం తనకు నేర్పిన పాఠాల గురించి ఓపెన్‌గా పంచుకున్నారు. ఐటీ జాబ్ వదిలి వ్యవసాయంలోకి రావాలనుకునే వాళ్లు కొన్ని విషయాలకు కచ్చితంగా సిద్ధపడి ఉండాలని ఆయన హెచ్చరిస్తున్నారు. రెడిట్ ప్లాట్‌ఫామ్‌లో తన అనుభవాలను పంచుకున్న ఈ మాజీ ఐటీ ఉద్యోగి, 'నేను 14 ఏళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశాను. పదేళ్ల క్రితం ఆ ఉద్యోగాన్ని వదిలేసి వ్యవసాయం మొదలుపెట్టాను' అని తన పోస్టులో పేర్కొన్నారు. వ్యవసాయం మనసుకు ప్రశాంతతను ఇస్తుంది, కానీ కొన్ని వాస్తవాలను కూడా అర్థం చేసుకోవాలని ఆయన చెబుతున్నారు. వ్యవసాయం చేయడం చాలా కష్టమైన పని. శారీరకంగానే కాదు, మానసికంగా కూడా ఇది అంత సులభం కాదు. ఇందులో లాభాలు కూడా తక్కువగానే ఉంటాయి. అన్ని పనులు మీరే చేసుకుంటే లాభం కాస్త పెరగొచ్చు. కానీ చాలా సందర్భాల్లో కూలీలను పెట్టి పని చేయించాల్సి ఉంటుంది. ఐదు ఎకరాల కంటే తక్కువ భూమిలో వ్యవసాయం చేస్తే రిస్క్ తక్కువ, లాభం కూడా తక్కువే. అదే ఐదు ఎకరాలకు మించి సాగు చేస్తే రిస్క్ ఎక్కువ, లాభం కూడా ఎక్కువే. అలాగే, వ్యవసాయంలోకి అడుగుపెట్టే ముందే ఏ పంట వేయాలనే దానిపై స్పష్టత ఉండటం చాలా ముఖ్యం. వేరే దేశాల్లో జరిగే యుద్ధాల నుంచి వాతావరణ మార్పుల వరకు ప్రతీది మీ వ్యాపారంపై ప్రభావం చూపుతుంది. ఆరు నెలల పాటు మీరు డబ్బు, శ్రమ రూపంలో పెట్టుబడి పెడుతూనే ఉండాలి. కానీ, దాని ఫలితం ఎలా ఉంటుందనేది బయటి అంశాలే నిర్ణయిస్తాయి. వ్యవసాయం ప్రారంభించే ముందు నేల స్వభావం, పురుగుమందులు, పంటలకు వచ్చే తెగుళ్లు, మార్కెట్‌లో పంటకు ఉన్న డిమాండ్ వంటి రీసెర్చ్ చేయాలి. మీరు ఇప్పటికే రైతు కుటుంబం నుంచి వచ్చినవారైతే ఇది మీకు సులభం కావచ్చు. కానీ, మీ దగ్గర డబ్బు, సమయం ఉంటేనే వ్యవసాయంలోకి రండి. అంతేకాదు, కుటుంబ సభ్యుల మద్దతు కూడా చాలా అవసరం అని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన పెట్టిన ఈ పోస్ట్ చాలా మంది దృష్టిని ఆకర్షిస్తోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'నేను రైతు కుటుంబం నుంచే వచ్చాను, వ్యవసాయం చాలా కష్టమైన పని. ఈ విషయం తెలియక చాలా మంది ఫెయిల్ అవుతున్నారు' అని ఒకరు కామెంట్ చేశారు. మరొకరు 'ఇదే అసలైన నిజం. ఇది తెలియకుండా ఎవరూ మంచి ఉద్యోగాలను వదులుకోవద్దు' అని సలహా ఇచ్చారు. కేవలం లాభం కోసమే ఈ రంగంలోకి రావొద్దని చాలా మంది అభిప్రాయపడుతున్నారు.

# బెంగళూరు ఎండల నుంచి తప్పించుకోవడానికి యువతి క్రేజీ సొల్యూషన్!



ఒకప్పుడు చల్లని వాతావరణానికి మారుపేరైన బెంగళూరు నగరం ఇప్పుడు భానుడి భగభగలకు విలవిలలాడుతోంది. ఎండలు ఎంతలా పెరిగిపోయాయంటే, ఇంట్లో ఫ్యాన్ గాలి కూడా వేడిగానే అనిపిస్తోంది. ఈ క్రమంలో బెంగళూరుకు చెందిన ప్రియా పాల్ అనే యువతి తనదైన శైలిలో ఎండ నుంచి తప్పించుకోవడానికి చేసిన ప్రయత్నం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఇంట్లో ఏసీ లేకపోవడం, కొత్తది కొందామంటే స్టాక్ లేకపోవడంతో ఆమె ఏకంగా పక్కింటి హోటల్‌లో గదిని బుక్ చేసుకుంది. ఏసీ కోసం వెరైటీ 'స్టేకేషన్' ప్రియా పాల్ తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో బెంగళూరులో మారుతున్న వాతావరణం గురించి తన ఆవేదనను పంచుకుంది. "ఇక ఏసీ లేకుండా ఉండటం అసాధ్యం" (ూాఎ అష్ట్రఱ ష్ట్రశీ తీష్ట్రు-ూజ ఎవ ఎఱఖు) అంటూ ఆమె పోస్ట్ పెట్టింది. నగరంలో ఎండలు పెరగడంతో ఎయిర్ కూలర్ లేదా ఏసీ కొందామని షాపులకు వెళ్తే, ఎక్కడా స్టాక్ లేదని ఆమె తెలిపింది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసినా డెలివరీకి ఏడు రోజులకు పైగా సమయం పడుతుండటం, రెంటల్ సర్వీసెస్ కూడా ఖాళీగా లేకపోవడంతో ఆమెకు మరో దారి కనిపించలేదు. చివరకు తన ఇంటికి దగ్గరలోనే ఉన్న ఒక హోటల్‌లో చెక్-ఇన్ అయ్యి, హాయిగా ఏసీలో రిలాక్స్ అవుతూ 'నెట్‌ఫ్లిక్స్' చూస్తూ తన ఆదివారాన్ని గడిపేసింది. నెటిజన్ల ఫన్నీ రియాక్షన్స్ ప్రియా పాల్ ఐడియా చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఒకరు "మా ఏరియాలో కరెంటు పోయినప్పుడు నేను కూడా ఇదే చేశాను" అని కామెంట్ చేయగా.. మరొకరు "ఆఫీస్‌కు వెళ్లి ఏసీ ఎంజాయ్ చేయొచ్చుగా!" అని సరదాగా ప్రశ్నించారు. "మోడ్రన్ సమస్యలకు మోడ్రన్ పరిష్కారాలు అంటే ఇవే" అంటూ మరికొందరు ఆమె ఐడియాను సమర్థించారు. అయితే మరికొందరు బెంగళూరులో ఏసీ అనేది విలాసం కాదని, ఇప్పుడు అది ప్రాథమిక అవసరంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న బెంగళూరు వాతావరణం ఒకప్పుడు ఏసీలు, కూలర్లు అవసరం లేని నగరంగా బెంగళూరు పేరుగాంచింది. కానీ వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, తగ్గిపోతున్న పచ్చదనం కారణంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఏప్రిల్ నెలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 38ళీజ దాటుతుండటంతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రియా పాల్ కథ బెంగళూరు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోంది. ఖరీదైన రెస్టారెంట్లకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు చేసే బదులు, అదే ఖర్చుతో ఒక రోజు హోటల్‌లో ఏసీ గాలిలో ప్రశాంతంగా గడపడం మంచి నిర్ణయమని ఆమె పేర్కొంది.మొత్తంగా బెంగళూరు వాతావరణంలో వస్తున్న ఈ మార్పులు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లకు దారితీసేలా ఉన్నాయి. ప్రస్తుతం ఏసీల కొరత , విపరీతమైన డిమాండ్ కారణంగా ప్రజలు ఇలాంటి సృజనాత్మక మార్గాలను అన్వేషిస్తున్నారు. ప్రియా పాల్ వీడియో కేవలం వినోదం కోసమే కాకుండా, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావం మన దైనందిన జీవితాలపై ఎలా పడుతుందో ఆలోచింపజేస్తోంది.

# చమురు ధరలు పెరిగినప్పుడు

### ఆ అదనపు సొమ్ము అంతా ఎక్కడికి వెళ్తుంది



అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినప్పుడు, అది కేవలం పెట్రోల్ బంకుకే పరిమితం కాదు. మనం కొనే ప్లాస్టిక్ వస్తువుల నుంచి తినే ఆహారం వరకు ప్రతి దానిపై ప్రభావం చూపుతుంది. 2026 ఫిబ్రవరిలో బ్యారెల్ ధర 66 డాలర్లు ఉండగా, ఏప్రిల్ నాటికి అది 101 డాలర్లకు చేరింది. ఇలా చమురు ధరలు అకస్మాత్తుగా పెరిగినప్పుడు, వినియోగదారులు చెల్లించే అదనపు సొమ్ము ఎవరికి చేరుతుంది ఈ భారీ లాభాలను ఎవరు ఎంజాయ్ చేస్తున్నారు ఎనర్జీ ఎకనామిస్టుల విశ్లేషణ ప్రకారం ఆసక్తికర విషయాలు ఇక్కడ ఉన్నాయి.ఆయిల్ కంపెనీలే ప్రధాన లబ్ధిదారులుసాధారణంగా ధరలు పెరిగినప్పుడు, ఆ అదనపు ఆదాయం నేరుగా చమురు ఉత్పత్తి చేసే సంస్థలకే వెళ్తుంది. అయితే, ఆ డబ్బును వారు ఎలా ఉపయోగిస్తారనేది ఆయా దేశాల చట్టాలు , యాజమాన్యంపై ఆధారపడి ఉంటుంది.మిడిల్ ఈస్ట్ (సౌదీ అరేబియా): ఇక్కడ చమురు బావులన్నీ ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు వచ్చే లాభాలు నేరుగా ప్రభుత్వ ఖజానాకు చేరుతాయి. వీటిని ప్రజా సంక్షేమం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ , ఇతర పెట్టుబడుల కోసం ఉపయోగిస్తారు.అమెరికా (టెక్సాస్): అమెరికాలో చమురు కంపెనీలు ప్రైవేట్ వ్యక్తుల లేదా షేర్ హోల్డర్ల చేతుల్లో ఉంటాయి. ధరలు పెరిగినప్పుడు వచ్చే 'విండ్‌ఫాల్ గెయిన్స్' డివిడెండ్ల రూపంలో షేర్ హోల్డర్లకు లేదా కొత్త పైప్‌లైన్ల నిర్మాణానికి వెళ్తాయి.నార్వే: ఇక్కడ వచ్చే చమురు ఆదాయం ప్రపంచంలోనే అతిపెద్ద సావరిన్ వెల్త్ ఫండ్‌కు చేరుతుంది. ఇది భవిష్యత్తు తరాల కోసం దాచే నిధి.రష్యాలో పరిస్థితి భిన్నంరష్యాపై అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ, పెరిగిన చమురు ధరలు అక్కడి పాలకులకు , ఒలిగార్చ్‌లకు (సంపన్న వ్యాపారవేత్తలు) వరంగా మారుతున్నాయి. రష్యా చమురు పరిశ్రమ పుతిన్ సన్నిహితుల చేతుల్లో ఉంటుంది. కాబట్టి ఈ లాభాలు ప్రజల కంటే ఎక్కువగా అక్కడి మిలిటరీ అవసరాలకు , కొద్దిమంది వ్యక్తుల జేబుల్లోకే వెళ్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.మనపై ప్రభావం ఏంటి ముడి చమురు కేవలం ఇంధనం మాత్రమే కాదు, అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మూలాధారం. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. ఎరువుల తయారీలో కూడా చమురు ఉత్పత్తులు వాడటం వల్ల ఆహార భద్రతపై ప్రభావం పడుతుంది. స్వల్పకాలంలో ధరల భారాన్ని మోయడం తప్ప వినియోగదారులకు మరో మార్గం లేదు. అందుకే ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఇప్పుడు శిలాజ ఇంధనాల పై ఆధారపడటం తగ్గించి, పునరుత్పాదక ఇంధనాల వైపు మొగ్గు చూపుతున్నాయి.మొత్తంగా చెప్పాలంటే, అంతర్జాతీయ ఉద్రిక్తతలు , యుద్ధాల వల్ల చమురు ధరలు పెరిగినప్పుడు, దాని భారం సామాన్యుడిపై పడుతుంది, కానీ లాభాలు మాత్రం ప్రభుత్వాలు, పెద్ద కంపెనీలు , పెట్టుబడిదారులకే దక్కుతాయి. ఈ అనిశ్చితి నుంచి బయటపడాలంటే ప్రత్యామ్నాయ ఇంధన వనరులను పెంచుకోవడమే ఏకైక మార్గం. మనం వాడే ప్రతి లీటరు పెట్రోల్ వెనుక ఒక గ్లోబల్ ఎకనామిక్ నెట్‌వర్క్ ఉంటుంది, ఆ నెట్‌వర్క్‌లో చివరకు గెలిచేది ఉత్పత్తిదారులే.


# ఐటీ రంగంలో లేఆఫ్స్ భయం!

### 23 ఏళ్లకే కెరీర్ సంక్షోభం ఏఐని ఎదుర్కోవడం ఎలా




ప్రస్తుతం ఐటీ రంగంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగాల్లో 13% నుండి 16% కోత పడింది. ముఖ్యంగా 22 నుండి 25 ఏళ్ల వయస్సు గల యువత ఈ మార్పుల వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దీనినే నిపుణులు "క్వార్టర్-లైఫ్ క్రైసిస్" అని పిలుస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల బేసిక్ కోడింగ్, డీబగ్గింగ్ వంటి పనులు ఆటోమేట్ అవ్వడం, కంపెనీలు లేఆఫ్స్ ప్రకటించడం జూనియర్ ఉద్యోగుల పాలిట శాపంగా మారుతోంది. మీ కెరీర్ ఎందుకు ప్రమాదంలో ఉంది? ఆటోమేషన్: జూనియర్ డెవలపర్లు చేసే డేటా ఎంట్రీ, బేసిక్ కోడింగ్ పనులను ఏఐ అద్భుతంగా చేస్తోంది. తగ్గుతున్న అవకాశాలు: కంపెనీలు సీనియర్ రోల్స్ ఉంచుకుని, జూనియర్ల నియామకాలను తగ్గిస్తున్నాయి. అభద్రతా భావం: మీ నైపుణ్యాలు మరో రెండేళ్లలో పనికిరాకుండా పోతాయనే భయం నిరంతరం వేధిస్తోంది. పోలికల ఉచ్చు: సోషల్ మీడియాలో ఇతరుల సక్సెస్ చూసి, మనం వెనుకబడిపోయామనే ఒత్తిడి పెరుగుతోంది. ఏఐ భర్తీ చేయలేని మీ బలహీనతలు ఇవే! మీరు ఐటీలో నేర్చుకున్న నైపుణ్యాలు ఇతర రంగాల్లో చాలా విలువైనవి. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడం , క్లయింట్ మేనేజ్మెంట్ , ప్రాజెక్ట్ ప్లానింగ్ వంటివి ఏఐ అంత సులభంగా చేయలేదు. మీ ఐటీ బ్యాక్‌గ్రౌండ్‌తో మీరు రాణించగల 4 ముఖ్యమైన రంగాలు ఇవే.. ప్రొడక్ట్ మేనేజర్: ఏఐ టూల్స్ ఎలా నిర్మించాలో గైడ్ చేయడం. డేటా అనలిటిక్స్ & స్ట్రాటజీ: డేటా ఆధారంగా వ్యాపార నిర్ణయాలు తీసుకోవడం. టెక్నికల్ సేల్స్ & కన్సల్టింగ్: క్లయింట్లకు కాంప్లెక్స్ సొల్యూషన్స్ వివరించడం. కస్టమర్ సక్సెస్: మానవ సంబంధాలు, సానుభూతి అవసరమైన రోల్స్. కెరీర్ మార్చుకోవడానికి 5 సూత్రాలు ప్రస్తుత లేఆఫ్స్ కాలంలో ఉద్యోగం సాధించాలంటే కేవలం సర్టిఫికెట్లు ఉంటే సరిపోదు. మీ ప్రతిభను నిరూపించుకోవడానికి కొన్ని చిన్న ప్రాజెక్టులు (ూఱుఎవ ౹ాతీశీయవష్ం) చేయండి. గిట్‌హబ్ లో ఓపెన్ సోర్స్ ప్రాజెక్టులకు సహకరించండి. అప్‌వర్క్ వంటి సైట్లలో ఫ్రీలాన్స్ ప్రాజెక్టులు చేయడం ద్వారా మీ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేసుకోండి. వీటన్నింటికీ మించి, మీరు ఏఐ టూల్స్ వాడటంలో నిపుణులని నిరూపించుకోవాలి. మొత్తంగా చెప్పేదేంటంటే.. 23 ఏళ్ల వయస్సులో దిక్కుతోచని స్థితిలో ఉండటం విఫలం కావడం కాదు, అది మీ ఎదుగుదలకు సంకేతం. లింక్డ్‌ఇన్ లో భారీగా అప్లికేషన్లు పంపే బదులు, మీకు నచ్చిన రంగంలో ఉన్న వారితో మాట్లాడండి . వారి నుంచి సలహాలు పొందండి. మీ కెరీర్ క్లారిటీ రావడానికి నెలలు కాదు, ఏళ్లు పట్టవచ్చు. ఈ ప్రయాణంలో ఓపికగా ఉంటూ, ప్రతిరోజూ కొత్త నైపుణ్యాన్ని నేర్చుకోవడం ద్వారా మాత్రమే మనం ఈ ఏఐ యుగంలో నిలదొక్కుకోగలం. ఒక పర్ఫెక్ట్ ప్లాన్ కోసం ఎదురుచూడకుండా, చిన్న అడుగుతో మీ కెరీర్ మార్పును ప్రారంభించండి.

# కూకట్‌పల్లిలో రామ్ చరణ్‌కి ఆలయం ఏర్పాటు



మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదలకు ముందే తెలుగు రాష్ట్రాల్లో అభిమానుల సందడి తారాస్థాయికి చేరుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, సినిమా విడుదలకు ముందు నుంచే మెగా అభిమానులు థియేటర్ల వద్ద పండుగ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.ప్రత్యేకంగా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతం మరోసారి అభిమానుల సందడికి కేంద్రబిందువుగా మారింది. టాలీవుడ్‌లో పెద్ద హీరోల సినిమాల విడుదల సందర్భంగా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సాధారణమే. అయితే ఈసారి అభిమానులు మరింత ప్రత్యేకంగా ఆలోచించి, 'పెద్ది' సినిమాలో కనిపించే రామ్ చరణ్ పాత్రను ప్రతిబింబించేలా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అర్జున్ థియేటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి అభిమానులు 'శ్రీ రామ్ చరణ్ ఆలయం' అనే పేరుతో ప్రత్యేక ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. గ్రామీణ నేపథ్యంలోని 'పెద్ది' పాత్రను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ విగ్రహం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. థియేటర్ వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఫోటోలు, వీడియోలు తీసుకుంటూ సందడి చేశారు.అంతేకాకుండా కొందరు అభిమానులు విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి, కర్పూర హారతులు ఇస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. డప్పులు, బ్యానర్లు, నినాదాలతో థియేటర్ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. ఈ వేడుకలకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతూ ట్రెండింగ్‌లో నిలిచాయి. 'ఆర్ఆర్ఆర్' వంటి గ్లోబల్ విజయానంతరం రామ్ చరణ్ నుంచి వస్తున్న పూర్తి స్థాయి రా అండ్ రస్టిక్ మాస్ ఎంటర్‌టైనర్ కావడంతో 'పెద్ది'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో చరణ్ కొత్త అవతారంలో కనిపించనున్నాడనే ప్రచారం అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్, ప్రీమియర్ షోలపై భారీ స్పందన కనిపిస్తుండగా, థియేటర్ల వద్ద అభిమానులు చేస్తున్న హంగామా చూస్తుంటే 'పెద్ది' విడుదల రోజు మెగా వేడుకలు మరింత భారీ స్థాయిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో అన్న ఆసక్తి ఇప్పుడు సినీ వర్గాల్లో నెలకొంది.



## కంగనా రనౌత్ 'భారత్ భాగ్య విధాత' ట్రైలర్ విడుదల!

ముంబై 26/11 ఉగ్రదాడుల నేపథ్యంలో, ప్రాణాలకు తెగించి పోరాడిన నిజమైన హీరోల కథతో బాలీవుడ్ నటి కంగనా రనౌత్ నటించిన తాజా చిత్రం 'భారత్ భాగ్య విధాత' (దీష్టుతీఫ్ దీష్ట్రష్టుస్త్రుఖు ఎఱఅఽఎష్టుఘ్ఞు -- ఎష్ట్రవ ఖఅంవవఅ ఎవతీశీవం). ఈ సినిమా జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 2008లో ఉగ్రవాదులు ముంబైలోని కామా హాస్పిటల్‌పై దాడి చేసినప్పుడు, అక్కడ దాదాపు 400 మంది రోగులను, గర్భిణీలను, చిన్న పిల్లలను కాపాడటానికి ప్రాణాలను పణంగా పెట్టిన నర్సులు, వార్డ్ బాయ్స్ మరియు హాస్పిటల్ సిబ్బంది వీరోచిత పోరాటమే ఈ సినిమా ముఖ్య కథాంశం. ఈ చిత్రంలో కంగనా రనౌత్ ఒక సాధారణ నర్సు పాత్రలో కనిపించబోతున్నారు. ఇంట్లోనూ, సమాజంలోనూ పెద్దగా గుర్తింపు లేని ఒక సాధారణ మహిళ, విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎంతటి సాహసానికి ఒడిగట్టిందనేది ఈ ట్రైలర్‌లో ఎమోషనల్‌గా మరియు ఉత్కంఠభరితంగా చూపించారు. మనోజ్ తపారియా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్, కంగనా రనౌత్‌కు చెందిన మణికర్ణిక ఫిల్మ్స్ మరియు పరమహంస క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈ చిత్రంలో కంగనాతో పాటు గిరిజా ఓక్, స్మితా తాంబే, అమృతా నామ్‌దేవ్, ఈషా దే ముఖ్య పాత్రలు పోషించారు.

## మళ్లీ పెళ్లి పీటలెక్కనున్న ఆమిర్ ఖాన్.. హాజరుకానున్న సల్మాన్, షారుఖ్!



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ మరోసారి కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్నారు. 61 ఏళ్ల ఆమిర్ తన భాగస్వామి, 47 ఏళ్ల గౌరీ స్ప్రాట్‌ను జులై 5న వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. ముంబైలోని ఆమిర్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుక చాలా సైలెంట్‌గా, ప్రైవేట్ రిజిస్టర్ మ్యారేజ్ రూపంలో జరగబోతుంది. తమ బంధాన్ని అధికారికం చేసుకోవాలని ఈ జంట ఇటీవలనే నిర్ణయించుకుందని, ఇరు కుటుంబాల మద్దతుతో ఇప్పటికే వివాహ ఏర్పాట్లు కూడా ప్రారంభమయ్యాయని వారి సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా కేవలం కుటుంబ సభ్యులు, కొద్దిమంది స్నేహితుల మధ్యే ఈ వేడుకను ముగించాలని వారు భావిస్తున్నారు. ఈ ప్రైవేట్ వివాహ వేడుకకు ఆమిర్ ఖాన్ మిత్రులైన బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్ కూడా హాజరయ్యే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల్లో గట్టిగా ప్రచారం నడుస్తుంది. గౌరీ స్ప్రాట్‌కు గత వివాహం ద్వారా క్విన్ అనే ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. ఆమె తాతగారైన ఫిలిప్ స్ప్రాట్ బ్రిటన్ సంతతికి చెందిన కమ్యూనిస్ట్ కాగా, ఆయన 1920లలో భారతదేశానికి వచ్చి ఇక్కడి స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్నారు. గత ఏడాది ముంబైలో జరిగిన తన ప్రీ-బర్త్‌డే వేడుకలో ఆమిర్ ఖాన్ మొదటిసారిగా గౌరీని మీడియాకు పరిచయం చేశారు. ఆమిర్ ఖాన్‌కు ఇది మూడో వివాహం కానుంది. ఆయనకు గతంలో రీనా దత్తాతో వివాహం జరగ్గా, వారికి జునైద్, ఇరా అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత ఆయన దర్శకురాలు కిరణ్ రావును వివాహం చేసుకోగా, వారికి ఆజాద్ అనే కుమారుడు జన్మించాడు. ఆమిర్, కిరణ్ రావు జంట 2021లో తమ విడాకులను ప్రకటించారు. ఇప్పుడు జులై 5న జరగబోయే రిజిస్టర్ మ్యారేజ్ మరియు చిన్న ఫ్యామిలీ గెట్-టుగెదర్ ద్వారా ఆమిర్, గౌరీ తమ వైవాహిక జీవితాన్ని ప్రారంభించనున్నారు.

## త్రిషకు మెగా కోడలి సర్‌ప్రైజ్ గిఫ్ట్.. అదేంటో తెలుసా?

హీరోయిన్ త్రిషకు మెగా ఫ్యామిలీ సర్‌ప్రైజ్ ఇచ్చింది. మెగా కోడలు, రామ్ చరణ్ సతీమణి ఉపాసన నుంచి ప్రత్యేక బహుమతిని అందుకుంది. అత్తమ్మాస్ కిచెన్ నుంచి స్పెషల్ సర్‌ప్రైజ్ గిఫ్ట్ పొందింది. అత్తమ్మాస్ కిచెన్ నుంచి త్రిషకు ప్రత్యేక గిఫ్ట్ హ్యాంపర్ చేరింది. ఈ విషయాన్ని త్రిష సోషల్ మీడియాలో పంచుకుంది. థ్యాంక్ యూ ఉపాసన.. ది సమ్మర్ స్పెషల్ గిఫ్ట్.. అంటూ ఆనందం వ్యక్తం చేసింది. కాగా.. అత్తమ్మాస్ కిచెన్ పేరుతో ఉపాసన, చిరంజీవి సతీమణి సురేఖ ఈ వంటకాలు తయారు చేస్తున్నారు. ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచారు. ఇందులో కేసరి, పొంగల్, ఉప్మా, రసం లాంటి వంటకాలు ఉండనున్నాయి. అత్తమ్మాస్ కిచెన్‌లో పులిహోర వంటకం ఎక్కువగా ఫేమస్ అయింది. త్రిషకు పంపిన గిఫ్ట్ హ్యాంపర్‌లో రుచికరమైన ఆవకాయ పచ్చళ్లతో పాటు వివిధ రకాల పొడులు కూడా ఉన్నాయి. దీంతో త్రిష ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇక త్రిష విషయానికొస్తే.. విజయ్ సీఎం అయ్యాక ఆమె పేరు మార్మోగిపోతోంది. ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే చర్చ నడుస్తోంది. త్వరలోనే త్రిష పెళ్లి చేసుకోనుందని రూమర్స్ కూడా వస్తున్నాయి. వాటన్నింటికీ త్రిష సైతం తనదైన శైలిలో కౌంటర్స్ ఇస్తూనే ఉంది. ఇటీవల నా కుక్కకు మాత్రమే వ్యక్తగత విషయాల్లో అనుమతి ఇస్తానని రూమర్స్‌ను ఉద్దేశించి పోస్ట్ చేసింది.



## 'కరుప్పు' బ్లాక్ బస్టర్.. సీఎం విజయ్‌ను కలిసిన దర్శకుడు ఆర్‌జే బాలాజీ



'కరుప్పు' సినిమా బ్లాక్ బస్టర్ అందుకోవడంతో ఈ చిత్ర దర్శకుడు ఆర్‌జే బాలాజీ.. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నాడు. ఈ సందర్భంగా తన 'కరుప్పు' కథను మొదట విన్నందుకు సీఎం విజయ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయ్‌ను ముఖ్యమంత్రి హోదాలో కలవడం తనకు ఒక కలలా అనిపిస్తోందని, ఆయనలో ఇప్పటికీ అదే ప్రేమ, ఆప్యాయత, ప్రశాంతత కనిపిస్తున్నాయని బాలాజీ ఎక్స్‌లో రాసుకొచ్చారు. బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతుంది. సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో నటించారు. నిజానికి 'కరుప్పు' సినిమా కథను ఆర్‌జే బాలాజీ మొదట విజయ్ కోసమే సిద్ధం చేశారు. విజయ్ రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో రాకముందు, ఆయన చివరి చిత్రంగా దీనిని తెరకెక్కించాలని భావించి కథను కూడా వినిపించారు. అయితే, ఆ సమయంలో పలు సమీకరణాలు, రాజకీయ ప్రవేశం వంటి కారణాల వల్ల విజయ్ ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోవాల్సి వచ్చింది. ఆయన ఈ సినిమా చేయనప్పటికీ, స్క్రిప్ట్ చర్చల సమయంలో విజయ్ అడిగిన ప్రశ్నలు, ఇచ్చిన సలహాలు కథను మరింత మెరుగుపరచడానికి ఎంతో ఉపయోగపడ్డాయని బాలాజీ గతంలో వెల్లడించారు. అందుకే ఈ సినిమా ప్రారంభ క్రెడిట్స్‌లో విజయ్‌కు ధన్యవాదాలు కూడా తెలిపారు. విజయ్ నో చెప్పిన తర్వాతే ఈ స్క్రిప్ట్ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ద్వారా హీరో సూర్య వద్దకు వెళ్ళింది.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.